News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 04 | సంచిక :347 | ఖమ్మం | మంగళవారం జనవరి 27, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



# ఘనంగా...
# 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

- స్వీయశక్తిని చాటిన భారత్
- ఆపరేషన్ సిందూర్ నుంచి దేశీయ క్షిపణుల దాకా..
- భైరవ్ బెటాలియన్ సత్తా
- సూర్యాస్త్ర ప్రతాపం
- వందే మాతరం థీమ్‌తో ఘనంగా రిపబ్లిక్ డే పరేడ్
- రాష్ట్రపతి గౌరవ వందనం
- ముఖ్య అతిథులుగా ఈయూ నేతలు
- విజయవంత భారత్‌తోనే సుస్థిర ప్రపంచం సాధ్యమన్న ఉర్సులా

- రాష్ట్రపతి బగ్గీలో కర్తవ్యపథ్‌కు ద్రౌపది ముర్ము
- జాతీయ జెండానుఆవిష్కరించిన రాష్ట్రపతి
- 21 గన్ సెల్యూట్ గౌరవ వందనం
- ప్రత్యేక ఆకర్షణగా మోదీ తలపాగా

వివరాలు 2లో..





- సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో జెండా ఆవిష్కరించిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ
- కార్యక్రమానికి హాజరైన డిప్యూటీ సీఎం, మంత్రులు, స్పీకర్
- అసెంబ్లీ, మండలి, సచివాలయంలో నూ రిపబ్లిక్ డే సంబరాలు

## హైదరాబాద్ ఇమేజ్ పెంచేలా
# విజన్ డాక్యుమెంట్
### జాతీయ జెండా ఎగరేసిన గవర్నర్

- మౌలిక వసతులు, డిజిటల్ విద్య, ఐటీ రంగాల్లోనూ పురోభివృద్ధి
- రెండేళ్లలో తెలంగాణలో విశేష ప్రగతి
- రూ.20,617 కోట్లతో 26 లక్షల మంది రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ
- వరి ఉత్పత్తిలో దేశంలోనే అగ్రస్థానం
- 62,749 మంది యువతకు ప్రభుత్వ ఉద్యోగాలు
- రూ.500కే సిలిండర్‌తో 42.90 లక్షల కుటుంబాలకు లబ్ధి
- బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తించడమే రాజ్యాంగ నిర్మాతలకు నిజమైన నివాళి
- గణతంత్ర దినోత్సవ ప్రసంగంలో గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ







## హార్వర్డ్ యూనివర్సిటీలో విద్యార్థిగా
# మారిన సీఎం రేవంత్ రెడ్డి

- హార్వర్డ్ యూనివర్సిటీలో విద్యాభ్యాసం మొదలుపెట్టిన సీఎం రేవంత్ రెడ్డి
- 'లీడర్‌షిప్ ఇన్ 21వ శతాబ్దం' కోర్సులో చేరిక
- భారీ హిమపాతం, ప్రతికూల వాతావరణంలోనే తరగతులకు హాజరు
- సీఎం అమెరికా పర్యటనపై ప్రతిపక్ష బీజేపీ విమర్శలు
- ప్రజా బాధ్యతల కంటే వ్యక్తిగత ఆకాంక్షలకే ప్రాధాన్యతా? అని ప్రశ్న

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికాలోని ప్రఖ్యాత హార్వర్డ్ యూనివర్సిటీలో తన ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. మసాచుసెట్స్‌లోని కేంబ్రిడ్జ్‌లో ఉన్న కెన్నడీ స్కూల్‌లో 'లీడర్‌షిప్ ఇన్ ది 21వ సెంచరీ: కేయాస్, కాన్ఫ్లిక్ట్, అండ్ కరేజ్' అనే కోర్సులో ఆయన చేరారు. ఆదివారం స్థానిక కాలమానం

వివరాలు 2లో..

## డ్రాగన్, ఏనుగు కలిసి
# నృత్యం చేస్తున్నాయి

- గణతంత్ర దినోత్సవం వేళ.. జిన్‌పింగ్ నుంచి సానుకూల సందేశం
- గణతంత్ర దినోత్సవం సందర్భంగా భారత్‌కు జిన్‌పింగ్ శుభాకాంక్షలు
- గల్వాన్ ఘర్షణ తర్వాత మెరుగుపడుతున్న ఇరుదేశాల సంబంధాలు
- గతేడాది మోదీ, జిన్‌పింగ్ భేటీతో మొదలైన సానుకూల మార్పు



వివరాలు 2లో..

## కేటీఆర్ కు వ్యక్తిగతంగా నా సవాల్!!
# దమ్ముంటే స్వీకరించాలి.!



ఈ రోజు భూపాలపల్లి జిల్లా పర్యటనలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలో జరిగిన పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి , ఎంపీ కడియం కావ్య , శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు , జిల్లా అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మంత్రి గారు పాల్గొన్నారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పట్టణంలో చిన్న చిన్న గుడిసెలు వేసుకుని తరతరాలుగా ఉంటున్న కాలనీవాసులు అందరికీ పట్టాలు అందజేస్తాం. ఎమ్మార్వో ఆఫీసులు,

వివరాలు 2లో..



## ఫుట్‌బాల్ మైదానంలో
# నరమేధం...
# 11 మంది బలి

- మెక్సికో ఫుట్‌బాల్ గ్రౌండ్‌లో గన్‌మన్ల దాడి
- కాల్పుల్లో 11 మంది మృతి, 12 మందికి గాయాలు
- ఆర్గనైజ్డ్ క్రైమ్ ముఠాల పనేనన్న మేయర్
- దేశంలో డ్రగ్ కార్టెల్స్ హింసకు నిదర్శనంగా ఘటన

మెక్సికోలో మరోసారి తుపాకులు గర్జించాయి. ఓ ఫుట్‌బాల్ మ్యాచ్ ముగిసిన వెంటనే సాయుధులైన దుండగులు జరిపిన కాల్పుల్లో 11 మంది ప్రాణాలు కోల్పోగా, మరో 12 మంది గాయపడ్డారు. దేశ మధ్య ప్రాంతంలోని గ్వానాజువాటో రాష్ట్రంలోని సలమాంకా నగరంలో ఆదివారం ఈ దారుణ ఘటన చోటుచేసుకుంది.స్థానిక కమ్యూనిటీ ఫుట్‌బాల్ గ్రౌండ్‌లో మ్యాచ్ ముగిసిన తర్వాత కొందరు సాయుధులు మైదానంలోకి దూసుకొచ్చి, అక్కడున్న క్రీడాభిమానులపై విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. ఈ దాడిలో 10 మంది అక్కడికక్కడే మరణించగా, మరొకరు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. గాయపడిన వారిలో ఒక మహిళ, ఒక బాలుడు కూడా ఉన్నట్లు అధికారులు తెలిపారు.ఈ హింసాత్మక ఘటనపై

వివరాలు 2లో..

# ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

దిల్లీ: భారత 77వ రిపబ్లిక్ డే వేడుకలు సోమవారం దేశవ్యాప్తంగా ఘనంగా జరిగాయి. వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. భారత స్వీయ శక్తి ప్రదర్శనకు దిల్లీలోని కర్తవ్య పథ్ వేదికైంది. ముఖ్య అతిథులైన ఈయూ నేతలు ఉర్సులా వాన్ డెర్ లెయెన్, కోస్టా సాక్షిగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము గౌరవ వందనం స్వీకరిస్తుండగా మన బలగాలు సైనిక శక్తిని చాటాయి. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, పలువురు కేంద్ర మంత్రులు, మాజీ ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, కాంగ్రెస్ అగ్ర నేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, దౌత్యవేత్తలు తదితరులు హాజరయ్యారు. దాదాపు 10,000 మంది రిపబ్లిక్ డే వేడుకల్లో పాల్గొన్నారు. కర్తవ్య పథ్‌లో జరిగిన వేడుకల్లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము జాతీయ జెండాను ఆవిష్కరించారు. తొలుత రాష్ట్రపతి భవన్ నుంచి విదేశీ అతిథులతో కలిసి ఆమె.. సంప్రదాయ గుర్రపు బగ్గీలో అశ్విక దళంతో కలిసి కర్తవ్య పథ్‌కు వచ్చారు.

ప్రధాన యుద్ధట్యాంకు అర్జున్, దివ్యాస్త్ర బ్యాటరీ, ధ్రువ్ అత్యాధునిక హెలికాప్టర్, టీ–90 భీష్మ ట్యాంకు, నాగ్ క్షిపణి వ్యవస్థ, రోబోటిక్ శునకాలు, డ్రైవరు రహిత వాహనాలు పరేడ్‌లో పాల్గొన్నాయి.

రెండు మూపురాలున్న ఒంటెలు, ఝన్‌స్కార్ పోనీలు తొలిసారిగా పరేడ్‌లో పాల్గొన్నాయి.

61 కేవల్రీ సభ్యులు పోరాట దుస్తుల్లో పరేడ్‌కు ముందు వరుసలో అశ్వారూఢులై వెళ్లారు.

పరేడ్‌లో తొలిసారిగా పాల్గొన్న భిన్న స్కౌట్ యూనిట్ల కవాతుకు లెఫ్టినెంట్ అమిత్ చౌధరి నాయకత్వం వహించారు. పర్వత ప్రాంతాల్లో పని చేసే ఈ దళాలు.. తీవ్ర హిమపాతాన్ని తట్టుకునే ప్రత్యేక శ్వేత వర్ణ దుస్తులు ధరించి ఆకట్టుకున్నారు.

శక్తిబన్ రెజిమెంట్ తొలిసారిగా పరేడ్‌లో పాల్గొంది. ఈ దళాన్ని ఫిరంగుల కోసం ప్రత్యేకంగా తీర్చిదిద్దారు.

గత ఏడాది అక్టోబరులో ఏర్పాటైన భైరవ్ దళం పరేడ్‌లో తొలిసారిగా పాల్గొంది. శీఘ్రంగా స్పందించే, అత్యంత తీవ్ర స్థాయిలో దాడులకు దిగేలా ఈ దళాన్ని రూపొందించారు.

ఆపరేషన్ సిందూర్ చేపట్టిన విధానాన్ని ప్రదర్శించారు. గత ఏడాది పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలపై చేపట్టిన దాడుల దృశ్యాలనూ ఓ వీడియో ద్వారా విడుదల చేశారు.

144 మంది చొప్పున నౌకాదళ, వైమానిక దళ యువ సిబ్బందితో కవాతు జరిగింది.

సీఆర్‌పీఎఫ్ దళ కవాతుకు 26 ఏళ్ల మహిళా అధికారి సిమ్రన్ బాల నేతృత్వం వహించి రికార్డు సృష్టించారు.

సూర్యాస్త్ర రాకెట్ లాంచర్ వ్యవస్థ, బ్రహ్మోస్ మొబైల్ అటానమస్ లాంచర్

**బ్రహ్మోస్ సహా పలు క్షిపణుల ప్రదర్శన**

పరేడ్‌లో బ్రహ్మోస్, ఆకాశ్ క్షిపణులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఇంకా మధ్యశ్రేణి భూతలం నుంచి గగనతలంలోని లక్ష్యాలను ఛేదించే ఎంఆర్ శామ్ క్షిపణి వ్యవస్థ, అటాగ్స్ శతఘ్ని వ్యవస్థ, ధనుష్ శతఘ్ని, డ్రోన్లను ప్రదర్శించారు. పరేడ్ థీమ్‌గా 150 ఏళ్ల వందేమాతరాన్ని ఎంచుకున్నారు.

కెప్టెన్ హర్షిత రాఘవ్ నేతృత్వంలోని రెమౌంట్ వెటర్నరీ కోర్ దళం పరేడ్‌లో పాల్గొంది. ఇందులో డేగలు, శునకాలున్నాయి. 18కవాతు దళాలు, 13 బ్యాండ్ దళాల పరేడ్ 90 నిమిషాలపాటు సాగింది.

దిల్లీలోని కర్తవ్యపథ్‌లో జరిగిన గణతంత్ర వేడుకల్లో రెండు మూపురాల ఒంటెలు, ఝన్‌స్కార్ పోనీలతో సైనికులు,

**గ్యాలరీలకు నదుల పేర్లు**

రిపబ్లిక్ డే పరేడ్ గ్యాలరీలకు బ్రహ్మపుత్ర, బియాస్, చంబల్, చినాబ్, గండక్, గంగా, ఘాగ్రా, గోదావరి, సింధు, జీలం, కావేరి, కోసి, మహానది, యమునా, కృష్ణా, నర్మదా, పెన్నార్, రావి, సోన్, సట్లెజ్, తీస్తా, పెరియార్ తదితర నదుల పేర్లు పెట్టారు.

29వ తేదీన జరిగే బీటింగ్ రిట్రీట్ సందర్భంగా ఏర్పాటు చేయనున్న గ్యాలరీలకు భారతీయ సంప్రదాయ సంగీత పరికరాలైన బన్సూరీ, దమరుకం, ఏక్‌తారా, ఎస్రాజ్, మృదంగం, నగారా, పఖ్వాజ్, సంతూర్, సారంగి, సరిండా, సరోద్, షెహనాయి, సితార్, తబలా, వీణ తదితర పేర్లు పెట్టనున్నారు.

**భైరవ్ బెటాలియన్‌కు చెందిన సైనికుల కవాతు**

**17 రాష్ట్రాలు, యూటీల శకటాలు**

17 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు చెందిన 30 శకటాలు పరేడ్‌లో పాల్గొన్నాయి.

హిమ్‌యోధా కంటింజెంట్‌కు చెందిన నల్ల గద్ద

అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి (ఐఎస్ఎస్) వెళ్లొచ్చిన తొలి భారతీయుడిగా గుర్తింపు పొందిన వ్యోమగామి గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లా.. శాంతికాలంలో ఇచ్చే దేశ అత్యున్నత శౌర్య పురస్కారం 'అశోక చక్ర'ను అందుకున్నారు. సోమవారం దిల్లీలోని కర్తవ్య పథ్‌లో జరిగిన గణతంత్ర వేడుకల్లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆయనకు ఈ పురస్కారాన్ని అందజేశారు. భారత వాయుసేనలో యుద్ధ విమాన పైలట్ అయిన శుక్లాకు అనేక రకాల విమానాలను నడిపిన అనుభవం ఉంది. గత ఏడాది యాక్సియం–4 మిషన్‌లో భాగంగా రోదసిలోకి వెళ్లిన ఆయన వ్యోమనౌకకు పైలట్‌గా వ్యవహరించారు.

**భారత్‌తోనే సుస్థిరత**

విజయవంత భారత్‌తోనే సుస్థిర ప్రపంచం సాధ్యమని ఐరోపా కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లెయెన్ స్పష్టం చేశారు. రిపబ్లిక్ డే ఉత్సవాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న అనంతరం ఆమె సామాజిక మాధ్యమ వేదికగా స్పందించారు. 'రిపబ్లిక్ డే ఉత్సవాల్లో పాల్గొనడం నాకు జీవితకాల గౌరవం. విజయవంత భారత్‌తోనే సుసంపన్న, సురక్షిత ప్రపంచం సాధ్యమవుతుంది. అది మనందరికీ మేలు చేస్తుంది' అని ఆమె పేర్కొన్నారు. భారత గణతంత్ర వేడుకల్లో తొలిసారిగా ఐరోపా కూటమి (ఈయూ) అగ్రనేతలిద్దరూ ఒకేసారి పాల్గొనడం విశేషం. వాన్ డెర్‌తోపాటు ఐరోపా కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా పాల్గొన్నారు. కర్నల్ ఫ్రెడ్రిక్ సైమన్ స్ప్రూజ్ నేతృత్వంలోని ఈయూ సైనిక దళం వేడుకలకు హాజరైంది.

# హైదరాబాద్ ఇమేజ్ పెంచేలా విజన్ డాక్యుమెంట్

"గత రెండేళ్లలో తెలంగాణ రాష్ట్రం సంక్షేమం, వ్యవసాయం, మౌలిక వసతులు, డిజిటల్ విద్య, ఐటీ రంగాల్లో విశేష పురోగతిని సాధించింది. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తోంది. రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణపైనా ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తోంది" అని గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ తెలిపారు. 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్స్‌లో సోమవారం ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జాతీయ, రాష్ట్ర గీతాలాపన అనంతరం... సైనిక, వైమానిక దళాలు, రాష్ట్ర పోలీసులు, కొత్తగా ఏర్పడిన డిజాస్టర్ ఫోర్స్, ఎన్‌సీసీ క్యాడెట్లు, గురుకుల విద్యార్థుల నుంచి గవర్నర్ గౌరవ వందనం స్వీకరించారు. అంతకుముందు గవర్నర్‌కు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సీఎస్ కె.రామకృష్ణారావు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సైనిక అమరవీరుల స్తూపం వద్ద ఉప ముఖ్యమంత్రితో కలిసి నివాళి అర్పించారు. ఉత్తమ కవాతు ప్రదర్శనకు పురస్కారాలు అందజేశారు. కార్యక్రమంలో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, డిప్యూటీ ఛైర్మన్ బండా ప్రకాశ్, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, ప్రభుత్వ సలహాదారులు, డీజీపీ శివధర్‌రెడ్డి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ ప్రసంగిస్తూ... "సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రెండేళ్ల క్రితం ఏర్పడిన ప్రజాప్రభుత్వం గణనీయ విజయాలను సాధించి.. ప్రజల విశ్వాసాన్ని, ప్రశంసలను సంపాదించింది. రెండేళ్ల పాలనను పూర్తి చేసుకున్న సందర్భంగా 'తెలంగాణ రైజింగ్ విజన్–2047' అనే దార్శనికపత్రాన్ని ఆవిష్కరించింది. సమగ్ర, సుస్థిర అభివృద్ధికి రోడ్‌మ్యాప్‌ను ప్రకటించింది. వికసిత్ భారత్ సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం 2047 నాటికి 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థికవ్యవస్థను సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. అదేబాటలో తెలంగాణ సైతం 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థికవ్యవస్థగా అవతరించాలన్న లక్ష్యాన్ని నిర్దేశించుకుంది. ఈ విజన్ డాక్యుమెంట్‌లో రాష్ట్రాన్ని క్యూర్, ప్యూర్, రేర్... అనే మూడు ప్రాంతాల్లోనూ సమాన అభివృద్ధి సాధించాలని నిర్ణయించుకున్నది.

**ఫిలిప్పీన్స్‌కు బియ్యం ఎగుమతి**

ప్రభుత్వం సేద్యానికి 24 గంటల విద్యుత్తును సరఫరా చేస్తోంది. రూ.20,617 కోట్ల వ్యయంతో రూ.2 లక్షల వరకు వ్యవసాయ రుణాలను మాఫీ చేయడం ద్వారా 26 లక్షల మంది రైతులకు లబ్ధి చేకూర్చింది. రైతుభరోసా కింద ప్రతి ఎకరాకు అందించే సహాయాన్ని నిరుడు రూ.10,000 నుంచి రూ.12,000కు పెంచింది. సన్నధాన్యంపై క్వింటాకు రూ.500 బోనస్ అందిస్తోంది. ప్రస్తుత ఖరీఫ్‌లో 14.24 లక్షల మంది రైతుల నుంచి 72 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేసింది. ఇప్పటివరకు రూ.17,079.50 కోట్ల చెల్లింపులు జరిగాయి. అదనంగా రూ.1,453 కోట్లను బోనస్‌గా పంపిణీ చేసింది. వరి ఉత్పత్తిలో తెలంగాణ దేశంలోనే అగ్రస్థానంలో నిలిచింది. ఫిలిప్పీన్స్ వంటి దేశాలకు బియ్యాన్ని ఎగుమతి చేస్తూ... అంతర్జాతీయ మార్కెట్లలోనూ తన ఉనికిని చాటింది. ధరణి పోర్టల్ స్థానంలో రైతులకు అనుకూలమైన 'భూభారతి'ని తీసుకొచ్చింది.

**యువత ఉపాధిపై దృష్టి**

ఇప్పటివరకు 62,749 మంది యువతకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించింది. ప్రైవేట్ రంగంలోనూ ఉద్యోగావకాశాలు కల్పించేందుకు డిజిటల్ ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణ(డీట్)ను ప్రారంభించింది. యువతలో నైపుణ్యాన్ని పెంచేందుకు స్కిల్స్, స్పోర్ట్స్ యూనివర్సిటీలను, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను ఏర్పాటు చేస్తోంది. పోలీస్ రెసిడెన్షియల్ స్కూల్‌ను ప్రారంభించింది. ఐటీఐలను ఏటీసీలుగా అభివృద్ధి చేస్తోంది. మొత్తంగా తెలంగాణను ప్రపంచ నైపుణ్య రాజధానిగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకుసాగుతోంది.

**మహిళల ఆర్థికాభివృద్ధికి పెద్దపీట**

కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఇందిరా మహిళాశక్తి మిషన్‌ను అమలు చేస్తోంది. వారి ఆర్థిక కార్యకలాపాలకు మద్దతుగా రూ.40,000 కోట్ల రుణాలకు బ్యాంకులతో అనుసంధానం కల్పించింది. స్వయం సహాయక సంఘాలకు 236 ఇందిరా మహిళాశక్తి కాంటీన్లు, నారాయణపేట, సంగారెడ్డిలలో పెట్రోల్‌బంక్‌లను కేటాయించింది. రూ.500కే గ్యాస్ సిలిండర్‌ను అందిస్తూ 42.90 లక్షల కుటుంబాలకు లబ్ధి చేకూర్చింది. గృహజ్యోతి ద్వారా 53 లక్షల పేద కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్తును అందిస్తూ రూ.3,593 కోట్ల సబ్సిడీ ఇచ్చింది. ఇప్పటివరకు వైద్యారోగ్య రంగంలో రూ.16,521 కోట్లు వెచ్చించింది.

**ఎస్సీ వర్గీకరణ అమలు**

రాష్ట్ర ప్రభుత్వం సామాజిక, ఆర్థిక, విద్య, రాజకీయ, కుల, ఉద్యోగ సర్వేను విజయవంతంగా నిర్వహించింది. ఎస్సీ ఉపకులాల వర్గీకరణను అమలుచేసి దేశానికి ఆదర్శంగా నిలిచింది. సమగ్ర పట్టణాభివృద్ధికి జీహెచ్ఎంసీని విస్తరించి 27 మున్సిపాలిటీలను విలీనం చేసింది. కాలుష్య నియంత్రణకు ఈవీలకు 100% పన్నుల్లో మినహాయింపు ఇస్తోంది. రాజ్యాంగం మనకు హక్కులతోపాటు బాధ్యతలనూ కల్పించింది. బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తించడమే రాజ్యాంగ నిర్మాతలకు మనమందించే నిజమైన నివాళి. ప్రజలు శాంతి, గౌరవం, సౌభాగ్యంతో జీవించాలి" అని ఆకాంక్షించారు.

## కేటీఆర్ కు వ్యక్తిగతంగా నా సవాల్!!

# దమ్ముంటే స్వీకరించాలి.!

- మొదటి పేజి తరువాయి

ఒక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు ఎన్నికల తర్వాత శంకుస్థాపన చేస్తానని తెలియజేశారు. సింగరేణి కార్మికుల కష్టాలు ప్రత్యక్షంగా చూసినవాడినని, తప్పకుండా శాశ్వత పరిష్కారం చూపించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గ్రామాల్లో నెలకొన్న రైతన్నల సమస్యలను భూ భారతి చట్టం ద్వారా తప్పకుండా పరిష్కరిస్తామన్నారు.

గత పాలకులు ధనిక తెలంగాణ రాష్ట్రాన్ని పదెండ్లు దోచుకున్నారే తప్పా రాష్ట్రానికి చేసింది ఏమీ లేదు. కమిషన్లతో కూడగట్టిన సొమ్ముతో విదేశాల్లో ఆస్తులు కొన్నారు కానీ పేదలకు ఏం చేయలేదు. గడిచిన రెండేళ్ల ప్రజా ప్రభుత్వ పాలనలో చెప్పిన మాటలు ఇచ్చిన వాగ్దానాలు తూచా తప్పకుండా చేసుకుంటూ పోతున్నాం. ప్రజాప్రభుత్వం ఏర్పడినాటి నుంచి ప్రభుత్వాన్ని కూలగొడతాం, అగ్నిగుండం చేస్తాం అనే అహంకారపూరిత మాటలు, ఎన్నికలు వచ్చినప్పుడు పిట్ట కథలు చెప్పడం వారికి అలవాటుగా మారిందని అన్నారు. త్వరలో జరిగే మున్సిపల్ ఎన్నికలను సెమీఫైనల్స్ అంటున్న మాజీ ముఖ్యమంత్రి కొడుకు కేటీఆర్ కు వ్యక్తిగతంగా నా సవాల్, కాంగ్రెస్ పార్టీ తరఫున రెఫరెండంగా నేను ఛాలెంజ్ చేస్తున్నాను. దమ్ముంటే స్వీకరించు అని బీఆర్ఎస్ పార్టీ నాయకులు కేటీఆర్ కి సవాల్ చేశారు. సెమీఫైనల్స్, రెఫరెండం అంటేనే.. జరిగిన అన్ని ఎన్నికల్లో ప్రజలు కర్ర కాల్చి వాతపెట్టారు, అయినా బుద్ధిరాలేదు. ఇంకా పగటి కలలు కంటూ సెమీఫైనల్స్ అంటూ మాటలు మాట్లాడుతున్నారు. ఈసారి కూడా వారికి భంగపాటు తప్పదు అని మంత్రి వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ నేతల చిత్తశుద్ధి, నిజాయితీ ఏంటి అన్నది పేదల ఇండ్ల విషయంలోనే తెలుస్తుంది. తెలంగాణలో రాజకీయాలకు అతీతంగా రైతులు, విద్యార్థులు, నిరుద్యోగులు, మహిళలు, సబ్బండ వర్గాల ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అందిస్తున్నాం. భూపాలపల్లి నియోజకవర్గానికి 3500 ఇండ్లతో పాటు అదనంగా మరో మూడు విడతలు 500 తప్పకుండా మంజూరు చేస్తాం. రాష్ట్రంలో ఏ ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్ అభ్యర్థులను మనస్ఫూర్తిగా దీవించి భారీ మెజారిటీతో గెలిపించుకోవాలి

## డ్రాగన్, ఏనుగు కలిసి నృత్యం చేస్తున్నాయి

భారత 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్, రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు శుభాకాంక్షలు తెలిపారు. భారత్, చైనాలు మంచి పొరుగు దేశాలని, స్నేహితులని, భాగస్వాములని ఆయన అభివర్ణించారు. చైనా అధికారిక వార్తా సంస్థ జిన్హువా ఈ వివరాలను వెల్లడించింది. ఇరు దేశాల మధ్య సంబంధాలను ఉద్దేశిస్తూ "డ్రాగన్, ఏనుగు కలిసి నాట్యం చేస్తున్నాయని" జిన్‌పింగ్ వ్యాఖ్యానించినట్లు పేర్కొంది. దౌత్య సంబంధాలలో స్థిరత్వం కోసం ఇరు దేశాలు పరస్పర సహకారాన్ని విస్తరించుకోవాలని, ఒకరి ఆందోళనలను మరొకరు పరిష్కరించుకోవాలని ఆయన ఆకాంక్షించినట్లు రాయిటర్స్ వార్తా సంస్థ నివేదించింది. 2020లో గల్వాన్ లోయలో జరిగిన సరిహద్దు ఘర్షణల తర్వాత సుమారు నాలుగేళ్ల పాటు ఇరు దేశాల మధ్య సంబంధాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. అయితే, 2024 అక్టోబర్‌లో రష్యాలోని కజాన్‌లో జరిగిన బ్రిక్స్ సదస్సులో ప్రధాని నరేంద్ర మోదీ, షీ జిన్‌పింగ్ భేటీ కావడంతో పరిస్థితుల్లో మార్పు మొదలైంది. అదే నెలలో సరిహద్దు ప్రతిష్టంభనకు ముగింపు పలకాలని ఇరుపక్షాలు అంగీకరించాయి. గతేడాది జులైలో చైనాలో పర్యటించిన విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్.. సంబంధాల సాధారణీకరణలో సాధించిన సానుకూల పురోగతిని కొనసాగించాలని సూచించారు. ఆ తర్వాత టిబెట్‌లోని కైలాస మానస సరోవరానికి భారత యాత్రికులను తిరిగి అనుమతించడం, వీసా విధానాలను సరళతరం చేయడం, ఇరు దేశాల మధ్య ప్రత్యక్ష విమాన సర్వీసులను పునరుద్ధరించడం వంటి చర్యలతో సంబంధాలు మరింత బలపడ్డాయి. కాగా, ఢిల్లీలోని కర్తవ్య పథ్‌లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతునున్నాయి. "వందేమాతరం–150 ఏళ్లు" అనే థీమ్‌తో ఈ ఏడాది వేడుకలు నిర్వహిస్తున్నారు. యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా, యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయెన్ ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారు.

## ఫుట్‌బాల్ మైదానంలో నరమేధం...

# 11 మంది బలి

-మొదటిపేజీ తరువాయి

సలమాంకా మేయర్ సీజర్ ప్రియెటో తీవ్రంగా స్పందించారు. ఇది ఆర్గనైజ్డ్ క్రైమ్ ముఠాల పనేనని ఆయన ఆరోపించారు. "మా ప్రాంతంలో శాంతిని పునరుద్ధరించడానికి కేంద్ర ప్రభుత్వం సహాయం చేయాలి. నేర ముఠాలు అధికారులను లొంగదీసుకోవడానికి ప్రయత్నిస్తున్నాయి," అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పారిశ్రామికంగా అభివృద్ధి చెందినప్పటికీ, గ్వానాజువాటో రాష్ట్రం దేశంలోనే అత్యధిక హత్యలు జరిగే ప్రాంతంగా మారింది. ఇక్కడ ఆయిల్ దొంగిలించే సాంటా రోసా డి లిమా గ్యాంగ్, జలిస్కో న్యూ జెనరేషన్ డ్రగ్ కార్టెల్ మధ్య ఆధిపత్య పోరు తీవ్ర స్థాయిలో ఉంది. ఈ ఘటన మెక్సికోలో కొనసాగుతున్న డ్రగ్ ముఠాల హింసకు మరోసారి అద్దం పట్టింది. పోలీసులు నిందితుల కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.

## పాలనలో టెక్నాలజీ వినియోగం పెంచాలి

-మొదటిపేజీ తరువాయి

మేకింగ్ ఇయర్'గా మార్చాలని ఆయన ఆకాంక్షించారు. అమరావతిలోని క్యాంపు కార్యాలయంలో ఆర్టీజీఎస్‌పై వివిధ శాఖల ఉన్నతాధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ... సామర్థ్యం లేని ఉద్యోగులకు సరైన శిక్షణ ఇచ్చి, వారి పనితీరును నిరంతరం పర్యవేక్షిస్తే మెరుగైన ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. ప్రభుత్వ పాలనలో ఎదురయ్యే అనేక సమస్యలను టెక్నాలజీతో సులభంగా పరిష్కరించవచ్చని అన్నారు. ముఖ్యంగా, ప్రభుత్వ సేవల్లో కృత్రిమ మేధ (ఏఐ) వినియోగాన్ని పెంచాలని, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను (గ్రీవెన్సులు) ఏఐ ద్వారా వేగంగా పరిష్కరించాలని ఆదేశించారు. 'మన మిత్ర' – వాట్సప్ గవర్నెన్స్ ద్వారా ప్రస్తుతం 878 రకాల ప్రభుత్వ సేవలను అందిస్తున్నామని, ఇప్పటివరకు 1.43 కోట్ల మంది ఈ సేవలను వినియోగించుకున్నారని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అనంతరం వైద్యం, వ్యవసాయం, రెవెన్యూ, రహదారులు, ఆర్టీఏ, అగ్నిమాపక శాఖల పనితీరుపై కూడా సీఎం సమీక్షించి, అధికారులకు పలు సూచనలు చేశారు.

## హార్వర్డ్ యూనివర్సిటీలో విద్యార్థిగా మారిన సీఎం రేవంత్ రెడ్డి

- మొదటి పేజి తరువాయి

ప్రకారం ప్రోగ్రామ్ ఓరియంటేషన్, సహ విద్యార్థుల పరిచయంతో తరగతులు మొదలయ్యాయని ముఖ్యమంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది.

సోమవారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు తరగతులు జరుగుతున్నాయి. ఈ సమయంలో సీఎం రేవంత్ రెడ్డి వివిధ తరగతులు, కేస్ స్టడీ అనాలిసిస్, కన్సల్టేటివ్ గ్రూప్ వర్క్‌లో పాల్గొంటున్నారు. ఈ కోర్సులో భాగంగా ఆయన ఇతర విద్యార్థులతో కలిసి అసైన్‌మెంట్లు, హోంవర్క్, గ్రూప్ ప్రాజెక్టులు పూర్తి చేయాల్సి ఉంటుంది. జనవరి 30 వరకు ఈ తరగతులు కొనసాగుతాయి. కోర్సు పూర్తయ్యాక రేవంత్ రెడ్డి హార్వర్డ్ నుంచి సర్టిఫికెట్ అందుకుంటారు. స్వతంత్ర భారత చరిత్రలో ఒక ముఖ్యమంత్రి పదవిలో ఉండగా ఐవీ లీగ్ యూనివర్సిటీలో ఇలాంటి కోర్సులో చేరడం ఇదే తొలిసారని సీఎంవో పేర్కొంది. ఐదు ఖండాలకు చెందిన 20కి పైగా దేశాల నుంచి వచ్చిన వారు ఈ తరగతులకు హాజరవుతున్నారు. మరోవైపు, బోస్టన్ ప్రాంతంలో 'ఫెర్న్' అనే మంచు తుపాను కారణంగా అత్యవసర పరిస్థితి నెలకొంది. రెండు అడుగుల మేర హిమపాతం, మైనస్ 20 డిగ్రీల కంటే తక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఇంతటి ప్రతికూల వాతావరణంలోనూ రేవంత్ రెడ్డి తరగతులకు హాజరవుతున్నారు. గత వారం స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ సదస్సులో పాల్గొన్న అనంతరం ఆయన నేరుగా అమెరికా వెళ్లారు. అయితే, సీఎం రేవంత్ రెడ్డి హార్వర్డ్‌లో కోర్సులో చేరడంపై ప్రతిపక్ష బీజేపీ విమర్శలు గుప్పించింది. నాయకత్వం అనేది స్వల్పకాలిక కోర్సుల ద్వారా కాకుండా, పాలన, జవాబుదారీతనం, క్షేత్రస్థాయిలో ఫలితాల ద్వారా నిరూపించుకోవాలని బీజేపీ రాష్ట్ర ప్రధాన అధికార ప్రతినిధి ఎన్.వి. సుభాష్ వ్యాఖ్యానించారు. "ఇలాంటి అకడమిక్ కోర్సులను జీవితంలో ముందే పూర్తి చేయాల్సింది కదా?" అని ఆయన ప్రశ్నించారు. ముఖ్యమంత్రికి అసలైన తరగతి గది ఆయన పాలిస్తున్న రాష్ట్రమే కానీ, విదేశీ క్యాంపస్ కాదని ఎద్దేవా చేశారు. ఈ పర్యటన ప్రజా బాధ్యతల కంటే వ్యక్తిగత ఆకాంక్షలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లుగా ఉందని, దీనికి అవుతున్న ఖర్చుపైనా ఆయన సందేహాలు వ్యక్తం చేశారు.

## జాతీయ జెండా ఎగురవేసిన పద్మశాలి సంఘం అధ్యక్షులు ఏలూరి సుదర్శన్



**సి కె న్యూస్ ఆత్మకూర్ యం రిపోర్టర్ షేక్ అజీజ్ :** 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు పద్మశాలి సంఘం లో జాతీయ జెండా ఎగరవేసిన సంఘం అధ్యక్షులు ఏలూరు సుదర్శన్ మాట్లాడుతూ భిన్నత్వంలో ఏకత్వమే మన విధానం అదే మన భారత దేశ ఔన్నత్యం అందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు, ఉపాధ్యక్షులు సాయిని అశోకు, కార్యదర్శి ఏలే నరేందర్, డైరెక్టర్ గుర్రం మల్లేష్, పొడుగు వెంకటేశం, సాయిని వెంకటేశం, ఏలూరి వెంకటేశం, గుర్రం వాసుదేవ్, గుర్రం నారాయణ, ఏలూరి లక్ష్మయ్య, గుర్రం బిక్షపతి సాయిని పురుషోత్తం,గుర్రం సురేష్, పొడుగు సత్యనారాయణ, హై స్కూల్ హెడ్ మాస్టర్ డా శ్రీనివాస్ రావు,టీచర్స్ గ్రామ పెద్దలు నాయకులు యువకులు విద్యార్థులు గణతంత్ర దినోత్సవం ఎంతో ఘనంగా జరుపుకున్నారు

## పుల్లాయిగూడెంలో ఘనంగా గణతంత్ర దినోత్సవం



**సీకే న్యూస్ ఆత్మకూరు ఎం రిపోర్టర్ షేక్ అజీజ్** : రాజ్యాంగ స్ఫూర్తితోనే గ్రామ వికాసం – సర్పంచి నరాముల రామలింగయ్య

పుల్లాయిగూడెం, జనవరి 26: ఆత్మకూర్ యం మండల పరిధిలోని పుల్లాయిగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు మంగళవారం అట్టహాసంగా జరిగాయి. ఈ వేడుకల్లో భాగంగా గ్రామ సర్పంచి శ్రీ నరాముల రామలింగయ్య గారు జాతీయ జెండాను ఆవిష్కరించి, గౌరవ వందనం సమర్పించారు.

అనంతరం గ్రామ ప్రజలను ఉద్దేశించి సర్పంచి నరాముల రామలింగయ్య గారు ప్రసంగిస్తూ.. “మహనీయుల త్యాగాల వల్ల సిద్ధించిన ఈ స్వాతంత్ర్యాన్ని, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారు అందించిన రాజ్యాంగ ఫలాలను ప్రతి పౌరుడు అనుభవించేలా చూడటమే మన లక్ష్యం. పుల్లాయిగూడెం గ్రామాన్ని జిల్లాలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలి” అని కోరారు.

గ్రామ అభివృద్ధిలో రాజకీయాలకు అతీతంగా అందరూ భాగస్వాములు కావాలని, స్వచ్ఛ భారత్ స్ఫూర్తితో గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

(ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, స్వయం సహాయక సంఘాల మహిళలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## వలిగొండ మండల కేంద్రంలో 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జెండా ఆవిష్కరణ.

- భారతీయ జనతా పార్టీ మండల శాఖ సమక్షంలో.




**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 26.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో. భారతీయ జనతా పార్టీ వలిగొండ మండల శాఖ అధ్యక్షుడు శ్రీ బోళ్ల సుదర్శన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది. బిజెపి కార్యకర్తలు కలిసి జెండా ఆవిష్కరణ చేసినారు.

ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ భారత ప్రభుత్వం అనేక సేవలో నిష్ణాతులైన వారికి పద్మశ్రీ, పద్మ భూషణ్, పద్మవి భూషణ్ అవార్డులు ప్రకటించడం చాలా సంతోషదాయకమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా , మండల, వివిధ మోర్చాల పదాధికారులు, సీనియర్ నాయకులు, బూత్ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మండల అధికారులచే సికే న్యూస్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**సికే న్యూస్ ప్రతినిధి ఇస్లావత్ నరసింహ ఏన్కూరు జనవరి 26 2026:** మండల తహసిల్దార్ సిహెచ్ శేషగిరిరావు,ఎంపీడీవో భాగ్యశ్రీ, ఏన్కూరు ఎస్ఐ నారబోయిన సంధ్య , గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ వేము రాజు,మండల నాయకుల ఆధ్వర్యంలో సికే న్యూస్ నూతన క్యాలెండర్ ను ఘనంగా ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా మాట్లాడిన తహసిల్దార్ సిహెచ్ శేషగిరిరావు, స్థానిక ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే విషయంలో సికే న్యూస్ పాత్ర అభినందనీయమని పేర్కొన్నారు. ప్రజలకు ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను చేరవేసే బాధ్యతను మీడియా సమర్థంగా నిర్వర్తించాలన్నారు.

ఎంపీడీవో భాగ్యశ్రీ మాట్లాడుతూ, గ్రామీణ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో ప్రజలకు అవగాహన కల్పించడంలో స్థానిక మీడియా కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. సికే న్యూస్ భవిష్యత్తులో మరింత విజయాలను సాధించాలని ఆకాంక్షించారు.

ఎస్ఐ నారబోయిన సంధ్య మాట్లాడుతూ, శాంతి భద్రతలు, రోడ్డు భద్రత, సామాజిక బాధ్యత అంశాలపై సికే న్యూస్ చేస్తున్న ప్రచారం ప్రశంసనీయమని అన్నారు. ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని సూచించారు.

అదేవిధంగా గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ వేము రాజు మాట్లాడుతూ, విద్యార్థుల సమస్యలు, విద్యాభివృద్ధి అంశాలను నిరంతరం ప్రజల దృష్టికి తీసుకువస్తున్న సికే న్యూస్ సేవలు అభినందనీయమన్నారు.

ఈ కార్యక్రమంలో మండల నాయకులు, ప్రజా ప్రతినిధులు, సికే న్యూస్ ప్రతినిది ఇస్లావత్ నరసింహ,పాత్రికేయులు, స్థానిక ప్రముఖులు పాల్గొని క్యాలెండర్ ఆవిష్కరణను విజయవంతం చేశారు.




# ప్రతి కార్యాలయంలో త్రివర్ణ శోభ...

- ఏన్కూరులో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహణ



**సికే న్యూస్ ప్రతినిధి ఇస్లావత్ నరసింహ ఏన్కూరు జనవరి 26 2026:** దేశ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఏన్కూరు మండలంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల తహసిల్దార్ సిహెచ్ శేషగిరిరావు, ఎంపీడీవో పల్లి భాగ్యశ్రీ, స్థానిక మండల ఎస్సై నారబోయిన సంధ్యలు ఆయా కార్యాలయాలలో జాతీయ జెండాను ఆవిష్కరించారు.

అదేవిధంగా వ్యవసాయ శాఖ కార్యాలయంలో చైర్మన్ గుగులోతు లచ్చిరాం నాయక్ జెండా ఆవిష్కరణ చేసి దేశ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. గురుకుల పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ వేము రాజు, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సింహాచలం, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో విద్యార్థులచే జాతీయ గీతాలాపన నిర్వహించి దేశభక్తి భావాలు నింపారు.

మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలతో పాటు అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాలలో కూడా గణతంత్ర దినోత్సవ వేడుకలు ఉత్సాహంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాలలో ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ భారత రాజ్యాంగ విలువలను కాపాడుతూ, దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా పని చేయాలని పిలుపునిచ్చారు. గణతంత్ర దినోత్సవం మనకు రాజ్యాంగం ఇచ్చిన హక్కులు, కర్తవ్యాలను గుర్తుచేసే పండుగగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు.

మొత్తంగా ఏన్కూరు మండలమంతటా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు శాంతియుతంగా, దేశభక్తి వాతావరణంలో ఘనంగా ముగిశాయి.

## నల్గొండ పట్టణ కేంద్రంలో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగాజెండా ఆవిష్కరణ



**సి కే న్యూస్ నల్గొండ జిల్లా ప్రతినిధి :** 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా నల్గొండ పట్టణ కేంద్రంలో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగాజెండా ఆవిష్కరణ జరిగింది

బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మిర్యాల యాదగిరి జెండా ఆవిష్కరించడం జరిగింది

ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మీనారాయణ కోశాధికారి జేరిపోతుల రమేష్ గౌడ్ బెస్త సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుండు వెంకటేశ్వర్లు విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూరల్లా విజయ్ కుమార్ విద్యార్థి సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కట్ట హరిబాబు జిల్లా కార్యదర్శి వీరమాల్లు నాగరాజుగౌడ్ వల్ల కీర్తి శ్రీనివాస్ రాజ్యాధికార సమితి జిల్లా అధ్యక్షుడు కర్నాటి యాదగిరి కర్నాటి కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు పందిరి సైదులు వెంకటాచారి అంజి ముదిరాజ్ కోడి రాములు బొజ్జ దుర్గయ్య ఎ. శ్రీనివాస్ కంచన పెల్లి క్రాంతి జితేందర్ తదితరులు పాల్గొన్నారు

## రాజ్యాంగ పరిరక్షణతోనే ప్రజాస్వామ్యానికి భద్రత

**ప్రజాస్వామ్య విలువల కోసం ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలి**

**ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

**సిపిఐ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కొత్తగూడెంలో ఘనంగా గణతంత్ర వేడుకలు**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),జనవరి 26,** రాజ్యంగా పరిరక్షణతోనే ప్రజాస్వామ్యానికి భద్రత ఉంటుందని, ప్రస్తుత పరిస్థితిలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకునే బాధ్యత ప్రతీ భారతీయ పౌరిడిపై ఉందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు.77వ భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా సిపిఐ, ప్రజాసంఘాలు, పంచాయతీ పాలకవర్గా, ఉద్యోగ, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కొత్తగూడెం నియోజకవర్గవ్యాప్తంగా వేడుకలు ఘనంగా నిర్వహించారు.పలు గ్రామ పంచాయతీ కార్యాలయాలు, కార్మికుల అడ్డాలు, బస్తీ సెంటర్లు, పార్టీ కార్యాలయాల్లో పర్యటించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం వల్లే దేశంలోని అణగారిన వర్గాలకు హక్కులు లభిస్తున్నాయని, ఆ రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని పేర్కొన్నారు. కార్మికుల హక్కుల కోసం, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం రాజీలేని పోరాటం చేస్తామని ఈ సందర్భంగా ఆయన పునరుద్ఘాటించారు. దేశ సమగ్రతకు, భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలిచే గణతంత్ర స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ చాటాలని పిలుపునిచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లోని సామాన్య ప్రజల నుంచి పట్టణాల్లోని కార్మికుల వరకు అందరి సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతామని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమాల్లో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, కందుల భాస్కర్, దుర్గరాసి వెంకటేశ్వర్లు, సలిగంటి శ్రీనివాస్, భూక్య దస్రు, ఎస్ కె ఫహీమ్, జిల్లా సమితి సభ్యులు, నాయకులు వంగ వెంకట్, నేరెళ్ల రమేష్, గెడ్డాడు నగేష్, యూసుఫ్, ధర్మరాజు, సత్యనారాయణాచారి, రత్నకుమారి, షాహీన్, విజయలక్ష్మి, కైసర్, మిర్యాల రాము తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కలిసిన లింగరాజుపల్లి సర్పంచ్ యెర్ర సోమిరెడ్డి



**సి కె న్యూస్ రిపోర్టర్ ఆత్మకూర్ (ఎం) షైక్ అజీజ్**

కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డిని హైదరాబాద్ వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన ఆత్మకూరు మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు లింగరాజుపల్లి గ్రామ సర్పంచ్ యెర్ర సోమిరెడ్డి గ్రామంలో ఉన్న పలు సమస్యల గురించి వారి దృష్టికి తీసుకెళ్లారు ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారుద

## ఎంఐఎం పార్టీ కార్యాలయంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు .



**జనవరి (26) సి.కె న్యూస్ అబ్దుల్లా ఉస్మాన్ నారాయణఖేడ్ జిల్లా సంగారెడ్డి.** నారాయణఖేడ్: 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని నారాయణఖేడ్ ఎంఐఎం అధ్యక్షులు, న్యాయవాది మొహీద్ పటేల్ ఎంఐఎం పార్టీ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

అనంతరం జాతిపిత మహాత్మా గాంధీ, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత రాజ్యాంగం ద్వారా ప్రజలకు సమాన హక్కులు, స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలను అందించిన మహానుభావుడు డాక్టర్ అంబేద్కర్ అని కొనియాడారు. ప్రతి ఒక్కరూ ఆయన చూపిన మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం నాయకులు షేక్ అంజెద్, చంద్ పాషా, మహ్మద్ మజార్, సజీద్, ముజీబ్ ఖాన్,అబ్దుల్లా ఉస్మాన్, షేక్ ఫయాజ్, మోయిన్, నెహాల్, మొహ్సిన్, మొయిన్ మరియు స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

CK NEWS చంద్రకాంత్ తెలుగు దినపత్రిక
మంగళవారం | తెలంగాణ
27 జనవరి 2026
cknews7484@gmail.com
GENERAL NEWS
Follow: @cknews

# గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఏన్కూరు పీహెచ్‌సీ వైద్యుడికి ఉత్తమ వైద్య అధికారి అవార్డు

**సికే న్యూస్ ప్రతినిధి ఇస్లావత్ నరసింహ ఏన్కూరు జనవరి 26 2026:** 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించిన అధికారిక వేడుకల్లో ఏన్కూరు మండలం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్?సీ) వైద్యుడు డాక్టర్ రాములుకు ఉత్తమ వైద్య అధికారి అవార్డు లభించింది. ఈ అవార్డును జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ ఐఏఎస్ స్వయంగా అందజేశారు.
ఏన్కూరు మండల పరిధిలోని గ్రామాల్లో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో, తల్లి--బిడ్డ ఆరోగ్య సంరక్షణ, అంటువ్యాధుల నియంత్రణ, టీకాల కార్యక్రమాలు, అత్యవసర వైద్య సేవల అందింపులో డాక్టర్ రాములు నిరంతర కృషి చేసినందుకు గాను ఈ గౌరవాన్ని అందించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలకు 24 గంటల అందుబాటులో ఉండి సేవలందించడం ఆయన ప్రత్యేకతగా అధికారులు ప్రశంసించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాములు మాట్లాడుతూ, ఈ అవార్డు తనకు మరింత ప్రోత్సాహాన్ని అందించిందని, ప్రజల ఆరోగ్య పరిరక్షణే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. తనపై నమ్మకం ఉంచి గౌరవించిన జిల్లా కలెక్టర్, వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు, సహచర వైద్యులు, సిబ్బంది మరియు ఏన్కూరు మండల ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. గణతంత్ర



దినోత్సవ వేడుకల్లో జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, వైద్య సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు,అవార్డులు ప్రదానం చేశారు.

## మొరిపిరాల గ్రామపంచాయతీ కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**సి కె న్యూస్ ఆత్మకూర్ యం రిపోర్టర్ షైక్ ఆజీజ్** 77వ గణతంత్ర వేడుకలు మొరిపిరాల గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో గ్రామపంచాయతీ సర్పంచ్ అంబొజు ధనమ్మ, జాతీయ జెండాను ఆవిష్కరించడం జరిగింది, గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ ఎంతోమంది అమరవీరులు ప్రాణార్పణ చేస్తే ఈ స్వాతంత్రం వచ్చిందని ఈరోజు భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన దినోత్సవం సందర్భంగా ఈ గణతంత్ర వేడుకలు జరుపుకుంటున్నామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ యాస జనార్దన్ రెడ్డి, గ్రామ పంచాయతీ సెక్రెటరీ నాగుల రాఘవేందర్, మరియు వార్డ్ మెంబర్స్, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, మహిళా సంఘం పెద్దలు,యువకులు,విద్యార్థిని విద్యార్థులు, గ్రామ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా మండల కేంద్రంలో.

**పలు సెంటర్లలో జెండా ఆవిష్కరణ ఘనంగా నిర్వహించినారు.**



**సికే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 26.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో పలు ప్రభుత్వ కార్యాలయాల్లో సెంటర్లలో 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జెండా ఆవిష్కరణ నిర్వహించినారు.
ఎమ్మార్వో ఆఫీస్ కార్యాలయంలో ఎమ్మార్వో దశరథ సారు సమక్షంలో జండా ఆవిష్కరణ జరిగింది.
ఎంపీడీవో కార్యాలయంలో ఆఫీసర్ జలంధర్ సారు సమక్షంలో జండా ఆవిష్కరణ నిర్వహించినారు.
పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్సై ఎగేందర్ సార్ సమక్షంలో జండా ఆవిష్కరణ నిర్వహించినారు. మహిళా సమైక్య కార్యాలయం దగ్గర ఆంజనేయులు సారు ఆధ్వర్యంలో జెండావిష్కరణ నిర్వహించినారు.
సెంటర్లో కురుమ సంఘం భవనం దగ్గర కురుమ సంఘం అధ్యక్షులు కూనపురి శంకర్ జండా ఆవిష్కరణ నిర్వహించినారు.
మార్కెట్ ఆవరణలో చైర్మన్ భీమా నాయక్ సమక్షంలో జెండా ఆవిష్కరణ నిర్వహించినారు.
జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్లో ప్రిన్సిపల్ సమక్షంలో ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని 77వ గణతంత్ర దినోత్సవం జెండా ఆవిష్కరణ ఘనంగా నిర్వహించినారు.
ఈ కార్యక్రమంలో మండల నాయకులు యూత్ సభ్యులు ప్రభుత్వ కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

## యువతకు ప్రోత్సాహం రిపబ్లిక్ డే కు నీరాజనం

**పలమనేరు, జనవరి 26, జఖ న్యూస్**
జనవరి 26 రిపబ్లిక్ డే సందర్భంగా, పలమనేరులోని యంగ్ ఎంటర్ ప్రేన్యూర్స్ కు సన్మానం.
అలాగే
పలమనేరు హెల్పింగ్ హాండ్స్ ఫౌండర్ శివ గ్రూపుకు సన్మానం
యువత పాత్ర దేశ అభివృద్ధిలో ఎంతో ఉన్నది. అలాంటి యువతను గుర్తించే క్రమంలో, ఈరోజు పలమనేరుకు చెందిన, పవన్ ఎం పవర్ సొల్యూషన్స్ అధినేత పవన్ కు... ఎన్నో రకాల ఇన్నోవేషన్స్ చేసి, ఎన్నో అవార్డులు తీసుకొని 25 మందికి జీవనోపాధి కల్పిస్తున్న పవన్..
మరియు
పలమనేర్ లో పోలీసుగా విధులు నిర్వహిస్తున్న ధనశేఖర్ కుమారుడు సాయి శ్రీకర్. కర్ణాటక బెంగళూరులో స్టార్ట్ అప్ కంపెనీ స్థాపించి,ఈ మధ్యనే, కర్ణాటక కౌసల్య పురస్కారాన్ని అందుకొని తన కంపెనీలో 250 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్న సాయి శ్రీకర్ కు..
అలాగే
పలమనేరు హెల్పింగ్ హాండ్స్ స్థాపించి, పలమనేర్లో అనాధగా ఎవరైనా చనిపోతే, వారికి అంతిమ సంస్కారాలు నిర్వహించే బాధ్యత తీసుకొని, కరోనాకు ముందు నుంచి ఎన్నో రకాల సేవా కార్యక్రమాలు చేస్తున్న శివ అండ్ టీంకు...
హెల్పింగ్ హాండ్స్ శివ
ఎల్లంపల్లి నరేంద్రబాబు
పృధ్విరాజ్
ఆటో రెడ్డెప్ప



ఈరోజు వీరందరికీ చిరు సత్కార కార్యక్రమాలు పలమనేరు సామాజిక సేవా కార్యకర్త మధుమోహన్రావు మరియు లక్ష్మీపతి చేశారు.
ప్రతిభను ప్రోత్సహించడానికి ఎల్లప్పుడూ ముందుంటామని ,ప్రతిభ ఎక్కడ ఉన్న దాన్ని వెలికి తీసే పనిలో నిమగ్నమై ఉంటామని ,ఈ సందర్భంగా వారు తెలియజేశారు .
ఈ కార్యక్రమంలో అవార్డు గ్రహీతలు, వారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు మహదేవ కృష్ణవేణి రత్నమ్మ, పవిత్ర ఇంద్రజ,కార్యక్రమ నిర్వాహకులు, మధు మోహన్ రావు ,లక్ష్మీపతి పాల్గొన్నారు.

## స్నేహయూత్ ఆధ్వర్యంలో, గణతంత్ర వేడుకలు ఘనంగా పొలంపల్లిలో



**జనవరి 26 (సీ కే న్యూస్) చేగుంట**/చేగుంట మండలం పొలంపల్లి గ్రామంలో భారత గణతంత్ర దినోత్సవం వేడుకలు స్నేహయూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, యూత్ అధ్యక్షులు, ఏరోల శ్రీనివాస్, మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జనవరి 26ను భారత గణతంత్ర దినోత్సవంగా జరుపుతారు. భారతదేశంలో గణతంత్ర దినోత్సవాన్ని భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజుగా జరుపుకుంటారు. 200 సంవత్సరాలపాటు బ్రిటీష్?వారి పరిపాలనలో మగ్గిన మన దేశానికి ఆగస్టు 15, 1947న స్వాతంత్ర్యం వచ్చింది. అప్పటివరకూ మనదేశ పరిపాలనా విధానం పూర్తిగా బ్రిటీష్ రాజ్యాంగం ప్రకారం జరిగేది. వారిని మనదేశం నుంచి వెళ్లగొట్టిన తరువాత మన దేశాన్ని మనమే పరిపాలించుకునేందుకు ఒక రాజ్యాంగాన్ని తయారు చేసుకోవాల్సి వచ్చింది. అలా.. 1950, జనవరి 26న రాజ్యాంగం నిర్మించబడి, డాక్టర్ బాబూ రాజేంద్ర ప్రసాద్ మొట్టమొదటి రాష్ట్రపతిగా, భారతదేశం పూర్తి గణతంత్ర దేశం అయ్యింది. ఆ రోజు నుంచి భారతదేశం పూర్తిగా ప్రజా ప్రభుత్వంగా రూపుదిద్దుకుంది. గణతంత్ర రాజ్యం అంటే.. ప్రజలే ప్రభుత్వము, ప్రభుత్వమే ప్రజలు అని అర్థం.
కాగా.స్వాతంత్ర్యం వచ్చిన తరువాత భారత రాజ్యాంగాన్ని తయారు చేసేందుకు ఎంతోమంది మేధావులు, ఎన్నో దేశాల రాజ్యాంగాలను పరిశీలించారు. ఎన్నో రకాల అంశాలతో చాలాకాలంపాటు రాజ్యాంగ ఏర్పాటుకు కృషిచేసి రూపొందించారు. రాజ్యాంగాన్ని తయారు చేసేందుకు డాక్టర్ బాబూ రాజేంద్ర ప్రసాద్ అధ్యక్షతన రాజ్యాంగ పరిషత్?ను ఏర్పాటు చేశారు. 1947 ఆగస్టు 29న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఛైర్మన్?గా రాజ్యాంగ ముసాయిదా కమిటీ ఏర్పాటయ్యింది. అనేక సవరణల అనంతరం 1949 నవంబరు 26న భారత రాజ్యాంగాన్ని రాజ్యాంగ పరిషత్ ఆమోదించింది. రెండు సంవత్సరాల, 11 నెలల, 18 రోజుల కాలంలో పూర్తి చేసిన భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగంగా గుర్తింపు పొందింది. అని అన్నారు, ఈ కార్యక్రమంలో స్నేహ యూత్ ఉపాధ్యక్షులు, కొండి శ్రీనివాస్, జనరల్ సెక్రెటరీ వై గణేష్, స్నేహ యూత్ సభ్యులు, వై సిద్దిరాములు, ఏం సత్యం, డిష్ రాజ్, కె శేఖర్, ఏం ఎల్లం, సిహెచ్ రవి, వై సురేష్, కే వెంకటేశ్, గ్రామ పెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు,

## ఘనంగా77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు.

- **జాతీయ జెండా ఎగురవేసిన సర్పంచ్ మద్దెల మంజుల.**

**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 26.** వలిగొండ మండల పరిధిలోని కేర్చీపల్లి గ్రామంలో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ మద్దెల మంజుల నాగరాజు జాతీయ జెండాను ఎగురవేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకు వెళ్లాల్సిన అవసరం అందరికీ ఉందన్నారు గ్రామ ప్రజలకు 77వ గణతంత్ర దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేశారు స్వాతంత్ర సమరయోధులను స్మరించుకుని వారి ఆదర్శాలకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు భారత రాజ్యాంగంలోని విలువలు హక్కుల కోసం పాటుపడాలన్నారు స్వాతంత్ర్యం కోసం మన జాతీయ పోరాటానికి స్ఫూర్తి ఇచ్చిన సత్యం అహింస శాంతి సంఘీభావం సార్వత్రిక సౌభ్రాతృత్వం యొక్క గొప్ప ఆదర్శాలకు తిరిగి అంకితం చేసే రోజుగా గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నారన్నారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దయ్యాల మల్లేష్ కురుమ పాల సంఘం చైర్మన్ జి గౌలేష సెక్రెటరీ కందాడి భూపాల్ రెడ్డి గ్రామపంచాయతీ వార్డు మెంబర్లు అంగన్వాడీ కార్యకర్త పాల సొసైటీ సభ్యులు సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



## గణతంత్ర దినోత్సవం సందర్భంగా బహుమతుల ప్రధానోత్సవం చేసిన గ్రామ సర్పంచ్



**సి కె న్యూస్ ఆత్మకూరు ఎం రిపోర్టర్ షేక్ అజీజ్:** ఆత్మకూర్ ఎం మండల కేంద్రంలో సంక్రాంతి సంబరాలలో భాగంగా క్రీ.. శే..బీసు లక్ష్మమ్మ –నర్సయ్య గౌడ్
గారి జ్ఞాపకర్థం వారి కుమారుడు కోడలు బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్ గారి సహకారంతో నేతజీ యువజన మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి గ్రామీణ క్రీడోత్సవాలలో భాగంగా గెలుపొందిన జట్లకు బహుమతుల ప్రధానోత్సవం చేశారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్ ఉప సర్పంచ్ మజ్జిగ నరేష్ ఆత్మకూర్ ప్రజలు, మాజీ ప్రజా ప్రతినిధులు, వార్డు సభ్యులు,నేతాజీ, శివాజీ యువజన మండలి సభ్యులు, అఖిలపక్ష నాయకులు, తదితరులు పాల్గొన్నారు

## వలిగొండ మండల కేంద్రంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ జెండా ఆవిష్కరణ.

- **జెండా ఆవిష్కరణ చేసిన అధ్యక్షులు కోనపురి శంకర్.**





**సికే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 26.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో కురుమ సంఘం భవనం దగ్గర వలిగొండ మండలం కురుమ సంఘం అధ్యక్షులు కోనపురి శంకర్ పాల్గొని 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జెండా ఆవిష్కరణ చేసినారు. అధ్యక్షులు మీడియాతో మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధుల ఫలితమే ఈరోజు 77వ గణతంత్ర దినోత్సవం స్వేచ్ఛగా జరుపుకుంటున్నామని దేశం కోసం ప్రాణాలు అర్పించిన సమరయోధుల ఆశయాలను నెరవేర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం కమిటీ సభ్యులు నాయకులు కురుమ సంఘం కుటుంబ సభ్యులు ఈతాప మల్లేశం ఉపాధ్యక్షులు, గొరిగే శంకరయ్య కార్యదర్శి, సభ్యులు నాయకులు కొమురయ్య లింగయ్య ఎమ్మెల్యే లింగస్వామి రాజు రేగు బీరప్ప చిన్నశీ లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.



**జనవరి (26) సి కే న్యూస్ అబ్దుల్లా ఉస్మాన్ నారాయణఖేడ్ జిల్లా సంగారెడ్డి.**
77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న గౌరవ జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శేట్కర్ గౌరవ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి
నారాయణఖేడ్ నియోజకవర్గం
నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని పలు ప్రధాన కార్యాలయాల వద్ద ప్రధాన చౌరస్తాల దగ్గర 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శేట్కర్ గౌరవ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి వారితో పాటు మున్సిపల్ పట్టణ ఉన్నతాధికారులు, పట్టణ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

## కూరెళ్ల పోస్ట్ ఆఫీస్ వద్ద జాతీయ జెండా ఎగరవేసిన బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ మేడి అంజయ్య



**సి కె న్యూస్ ఆత్మకూర్ యం రిపోర్టర్ శైక్ ఆజీజ్:**యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండలం కూరెళ్ల గ్రామంలో కూరెళ్ళ గ్రామ పోస్ట్ ఆఫీస్ వద్ద 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ మేడి అంజయ్య గారు జాతీయ జెండా ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గడ్డశీ ముత్తమ్మ, ఉపసర్పంచ్ హనుమంతుల రమేష్ అఖిలపక్ష నాయకులు సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి సోమనబోయిన నరసింహ,కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు భాషాబోయిన సత్యనారాయణ,బి ఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎరుకల స్వామి, సిపిఎం, దీబీా నాయకులు,వార్డు సభ్యులు ,హై స్కూల్ ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

- జాతీయ జెండా ఆవిష్కరించిన సర్పంచ్ యెర్ర సోమిరెడ్డి



**సి కె న్యూస్ ఆత్మకూర్(ఎం) రిపోర్టర్ షేక్ అజీజ్ :**77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా లింగరాజుపల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరించిన వైయస్సార్ ఫౌండేషన్ అధినేత ఆత్మకూరు మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు గ్రామ సర్పంచ్ యెర్ర సోమిరెడ్డి అనంతరం వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి నేటితో 77 ఏళ్లు అవుతున్న సందర్భంగా దేశ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.రాజ్యాంగం ద్వారా సంపూర్ణ స్వేచ్ఛ సమానత్వం లౌకికతత్వం న్యాయాన్ని పూర్తి స్థాయిలో ఒక హక్కుగా పొందడం జరిగిందని పేర్కొన్నారు.గ్రామాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేస్తా గ్రామ అభివృద్ధి విషయంలో రాజకీయం చెయ్యొద్దు అందరం కలిసి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిద్దిదాలని అన్నారు అనంతరం వైయస్సార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలో విజేతలుగా గెలుపొందిన వారికీ బహుమతులు అందజేశారు. సర్పంచ్ యెర్ర సోమిరెడ్డి గ్రామ పంచాయతీ సిబ్బందిని ఘనంగా సన్మాంచారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి మచ్చేందర్ ఉపసర్పంచ్ ఇంజమూరి బిక్షపతి వార్డు సభ్యులు గ్రామ పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## కోతుల బెడదను తప్పించెందుకు సర్పంచ్ యెర్ర సోమిరెడ్డి ఆధ్వర్యంలో ఎలుగుబంటి వేషం

- గ్రామ ప్రజలకు ఊరట కలిగిస్తా సర్పంచ్ వైయస్సార్



**సి కె న్యూస్ ఆత్మకూరు ఎం రిపోర్టర్ షేక్ ఆజిజ్ :** లింగరాజుపల్లి గ్రామంలో ఏళ్లుగా పరిష్కారం కానీ సమస్యకు పరిష్కారం గ్రామంలో చాలా సంవత్సరాలుగా ప్రజలను ఇబ్బంది పెడుతున్న కోతుల బెడదను తప్పించేందుకు వైయస్సార్ ఫౌండేషన్ అధినేత ఆత్మకూరు మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు గ్రామ సర్పంచ్ యెర్ర సోమిరెడ్డి ఆధ్వర్యంలో ఎలుగుబంటి వేషం వేయించి కోతులను గ్రామం నుండి తరిమికొట్టారు.ఈ సందర్భంగా సర్పంచ్ యెర్ర సోమిరెడ్డి మాట్లాడుతూ కోతులు ఇళ్లపై దాడులు వృద్ధులు పిల్లలు భయంతో జీవించాల్సిన పరిస్థితి గ్రామ ప్రజలకు ఊరట కలిగిస్తా ఏళ్ళుగా చెప్పుకుంటూ వచ్చిన సమస్యను మాటల్లో కాకుండా చర్యల్లో పరిష్కరించి చూపించిన నాయకత్వం ఇది ప్రజల సమస్య నా సమస్యగా భావించి నిరంతరం పరిష్కారం దిశగా ముందుకు సాగుతామని ఈ సందర్భంగా తెలిపారు

## సర్వేపల్లి గ్రామంలో 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ జెండా ఎగరవేసిన సర్పంచ్ కల్వకుంట్ల ఉపేందర్ రెడ్డి



**సి కె న్యూస్ ఆత్మకూర్ (యం) రిపోర్టర్ షేక్ అజీజ్ :**యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండల పరిధిలోని సర్వేపల్లి గ్రామంలో 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా స్వతంత్ర కోసం పోరాడిన మహనీయులకు గ్రామపంచాయతీ దగ్గర పూలమాలలు అర్పించి జాతీయ జెండాను ఎగరవేసిన సర్పంచ్ కల్వకుంట్ల ఉపేందర్ రెడ్డి. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఎందరో మహానుభావులు స్వతంత్రం కోసం పోరాడి త్యాగాలు అర్పించిన మహనీయుల త్యాగాల వల్ల సిద్ధించిన ఈ స్వాతంత్ర్యాన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగ ఫలాలను ప్రతీ పౌరుడు అనుభవించేలా చూడడమే మన లక్ష్యం,సర్వేపల్లి గ్రామాన్ని జిల్లాలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన కోరారు .స్కూల్లో విద్యార్థులు ఆట పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.స్కూల్లో గానీ గ్రామంలో ఏ సమస్య ఉన్న నా సమస్యగా తీసుకొని పరిష్కారం చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఏష బోయిన వెంకటేష్, వార్డ్ మెంబర్స్ మచ్చ రాజు, కోమ్ము స్వామి, జామండ్ల సునీత జగన్,మద్రిపల్లి అండాలు,గ్యార నరేష్,మణిపూరి మాధవి, పంది మహేష్, మాజీ సర్పంచ్ ఎల్లయ్య ,కారోబార్ పంది స్వామి, పంచాయతీ సెక్రెటరీ ఇంజా నరేష్, పంది రవీందర్ గ్రామ ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఆరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో పనిచేసే ఏఎన్ఎం శోభ రాణి కి ఉత్తమ సేవ అవార్డు కలెక్టర్ ద్వారా అందజేత..







**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 26.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని అరూరు గ్రామంలో కేశవదాస్ శోభారాణి ఆరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్నారు ఆమె 24 గంటలు ప్రజలకు పేషెంట్లకు వృద్ధులకు అందుబాటులో ఉంటూ వైద్యం అందజేస్తున్న విషయం తెలుసుకున్న జిల్లా అధికారులు కేశవదాసు శోభారాణికి 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఉత్తమ సేవ అవార్డు కలెక్టర్ ద్వారా అందజేసినారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు జిల్లా వైద్య అధికారుల సిబ్బంది ఆరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఆశా వర్కర్లు డాక్టర్లు పాల్గొన్నారు.

## చింతకాని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గణతంత్రం దినోత్సవం



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని మండల కేంద్రం నందు గాంధీ విగ్రహం వద్ద చింతకాని మండలం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించడం జరిగింది ముందుగా నాయకులు గాంధీ మహాత్మునికి అంబేద్కర్ గారికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది ఆ తదనంతరం జాతీయ పతాకాన్ని మండల ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి చల్లా కృష్ణారావు ఎగురవేసినారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కిలారు మనోహర్ బాబు జిల్లా ఉపాధ్యక్షులు తేలుకుంట్ల శ్రీనివాసరావు కోశాధికారి కొండా దుర్గా శంకర్ గౌరవ సలహాదారు వేములపల్లి సూర్యనారాయణ మండల ఆర్యవైశ్య సంఘం సభ్యులు పెనుగొండ రామారావు కొండా వెంకటేశ్వర్లు యధా రామారావు గుర్రం శ్రీనివాసరావు నాగు బండి శివకుమార్ దేవి శెట్టి వినోబా యాదా రామారావు యాద నరసింహారావు తల్లాడ మురళి తేలుకుంట్ల శంకర్రావు యాద నాగబాబు గుండా శీను నాగు బండి భాస్కరరావు తల్లాడ లక్ష్మి రమాదేవి గ్రామ పెద్దలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని మహనీయులకు నివాళులర్పించారు

## లోడి ధనుంజయ గౌడ్ కు చిరు సన్మానం చేసిన పల్లెర్ల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ రవీందర్



**సి కె న్యూస్ ఆత్మకూరు ఎం రిపోర్టర్ శైక్ అజీజ్** :యాదాద్రి భువనగిరి జిల్లా కో కన్వీనర్ లోడి ధనంజయ గౌడ్ గారు ఈరోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పల్లెర్ల లో తన విద్యార్థులను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దడానికి పాఠశాలకు తన వంతు సహాయం చేస్తాననీ హామీ ఇవ్వడం జరిగింది. విద్యార్థులకు 77వ గణతంత్ర దినోత్సవ గురించి మంచి సందేశాన్ని ఇవ్వడం జరిగింది అదేవిధంగా జిల్లా కో కన్వీనర్ నుండి పై స్థాయికి వెళ్లాలని తమ వంతుగా పల్లెర్ల ఫిసికల్ డైరెక్టర్ డాక్టర్.రవీందర్ సార్ చిరు సన్మానంచేశారు

## గట్టు ప్రసాద్ బాబు మరణం టిడిపి పార్టీ కి తీరని లోటు.



**సి కె న్యూస్ జనవరి 26 సోమవారం ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్:**తెలుగుదేశం పార్టీలో ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులుగా,కూడా చైర్మన్ గా, రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షులుగా రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీగా తన సేవలను పార్టీకి అందించడమైనది

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం బాబ్లీ ప్రాజెక్టు దగ్గరికి వెళ్లి రిపోర్టును పార్టీకి అందించిన మహానుభావుడు మన మధ్యన లేదని విషయం బాధాకరం.గట్టు ప్రసాద్ బాబు పార్థివ దేహం పై తెలుగుదేశం పార్టీ జెండా కప్పి పూలమాలతో నివాళులు అర్పించిన తెలుగుదేశం పార్టీ స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ ఇంచార్జ్ పుట్ట రజినీకాంత్

నియోజకవర్గ అన్ని మండలాల పార్టీ అధ్యక్షులు,కార్యదర్శులు సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ శక్తి ఆలయంలో 12వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవ వేడుకలు.





**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 26.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం శ్రీ హరిహర త్రిశక్తి క్షేత్రం 12 వ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా ఈరోజు మరకత ఇష్టకామేశ్వరస్వామివారికి విశేష సంఖ్యాక రుద్ర పారాయణం, అభిషేకం, రుద్ర, మృత్యుంజయ హోమములు సహస్ర లింగార్చన అంగరంగ వైభవంగా నిర్వహించారు

శ్రీ హరిహర త్రిశక్తి క్షేత్రంలో 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలు 50మంది బ్రాహ్మణులు, భక్త మహాశయులు, దేవాలయ నిర్వహకులు, సిబ్బంది సమక్షంలో ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవార్లను భక్తి శ్రద్ధలతో దర్శించుకున్నారు. దేవాలయ నిర్వహకులు భక్తులందరికీ అన్నసంతర్పణ చేశారు.

సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమం: వాగ్దేవి డాన్స్ అకాడమీ వారిచే పేరిణీ నృత్య సేవ నిర్వహించబడినది.

## జాతీయ జెండా ఆవిష్కరించిన సర్పంచ్ నాగుల సత్యనారాయణ యాదవ్





సి కె న్యూస్ ఆత్మకూరు (ఎం) రిపోర్టర్ షేక్ అజీజ్ : పోతిరెడ్డిపల్లి గ్రామంలో 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ నాగుల సత్యనారాయణ యాదవ్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేశారు.గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాన్ని అభివృద్ధి వైపు ప్రగతి బాటలో నడిపిస్తా అని అన్నారు.అనంతరం క్రీడాల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మెట్టు లలిత వార్డ్ మెంబర్స్ గ్రామపంచాయతీ సెక్రటరీ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు యువజన సంఘాల నాయకులు మహిళా సంఘాల అధ్యక్షురాలు మరియు మహిళా సంఘాల సభ్యులు వి బీ కే గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## నాగులవంచ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి. నాగులవంచ గ్రామ పంచాయతీ కార్యాలయంలో గణ తంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి బుద్ధే చిరంజీవి జాతీయ జెండా ను ఆవిష్కరణ చేశారు..ఈ సందర్భంగా గణతంత్ర దినోత్సవం యొక్క ఆవశ్యకతను వివరించారు..మరియు దేశ భక్తి నాయకులను స్మరించుకోవడం జరిగింది... మరియు దేశభక్తి, త్యాగస్ఫూర్తి,రాజ్యాంగ విలువలను గుర్తు చేస్తూ,ప్రతి పౌరుడు దేశ అభివృద్ధికి తనవంతు బాధ్యతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం సర్పంచ్ నారగాని రాంబాయి అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు..ఈ గ్రామ సభ నందు ఆదాయ,వ్యయాలపై, గ్రామ పంచాయతీ నిర్వహణ గురించి వివరించడం జరిగింది.. గ్రామ సభ కు హాజరైన పెద్దలు గ్రామంలో నెలకొని ఉన్న ప్రధాన సమస్యలను గ్రామ సభ నందు తెలిపారు.ఐకెపి క్లస్టర్ కో - ఆర్డినేటర్ గుండెపోగు.భాస్కర్ మాట్లాడుతూ..నాగులవంచ గ్రామానికి 3 మహిళా శక్తి భవనాలు మంజూరు కావడం జరిగిందని,స్థలాన్వేషణ జరుగుతుందని తెలిపారు... ఈ కార్యక్రమాలలో సర్పంచ్ నారగాని రాంబాయి,ఉప సర్పంచ్ అంబటి శరత్ కుమార్ లతో పాటు వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు,పత్రికా విలేకరులు,పంచాయతీ సిబ్బంది,ఆశా వర్కర్లు,ఐకేపి విఓఏ లు,గ్రామ సమాఖ్య అధ్యక్షురాళ్ళు,ఏ యన్ యం లు, అంగన్వాడీ టీచర్స్,గ్రామ ప్రజలు పాల్గొన్నారు...

## ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు.

● వెల్వర్తి గ్రామ శాఖ అధ్యక్షులు ఉక్కుర్తి స్వామి సమక్షంలో.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 26. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని వెలివేర్తి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఉక్కుర్తి స్వామి ఈరోజు 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో జెండా ఆవిష్కరణ ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చెముడాల అనిత నర్సింగ్ గ్రామ శాఖ కమిటీ సభ్యులు యూత్ సభ్యులు గ్రామ పెద్దలు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జెండా ఆవిష్కరణ ఘనంగా నిర్వహించినారు.

# తిరుమలాపురం లో77వ గణతంత్ర దినోత్సవం వేడుకలు.

సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.చింతకాని మండలం తిరుమలాపురం గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలోని హెచ్ఎం స్వాతి మేడం గారు జెండా ఆవిష్కరణ చేసి గణతంత్ర శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు మాట్లాడుతూ మనం 1947 ఆగస్టు 15న బ్రిటీష్ పాలన నుండి స్వాతంత్ర్యం పొందినప్పటికీ, మనకంటూ ఒక సొంత చట్టం, ఒక రాజ్యాంగం ఏర్పడింది మాత్రం 1950 జనవరి 26న. ఆ రోజునే మన దేశం పూర్తిస్థాయి 'గణతంత్ర రాజ్యంగా' అవతరించింది. అందుకే ప్రతి ఏటా మనం ఎంతో గర్వంగా జరుపుకుంటాం.

రాజ్యాంగ గొప్పతనం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నేతృత్వంలో రూపొందించబడిన మన రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగం. ఇది కేవలం ఒక పుస్తకం కాదు.. కోట్లాది భారతీయుల స్వేచ్ఛ, సమానత్వం మరియు న్యాయానికి సజీవ సాక్ష్యం. కుల, మత, వర్గ విభేదాలు లేకుండా ప్రతి పౌరుడికి సమాన హక్కులను కల్పించిన గొప్ప పత్రం మన రాజ్యాంగం. మన బాధ్యతగణతంత్రం అంటే కేవలం హక్కులు మాత్రమే కాదు.. బాధ్యతలు కూడా! దేశాభివృద్ధిలో మన వంతు పాత్ర పోషించినప్పుడే రాజ్యాంగ ఆశయాలు నెరవేరుతాయి. నేటి యువత శాస్త్ర సాంకేతిక రంగాల్లో రాణిస్తూ, అవినీతి రహిత సమాజం కోసం కృషి చేయాలి. దేశ సరిహద్దుల్లో కాపలా కాసే సైనికులకు, దేశానికి వెన్నెముకైన రైతులకు, దేశ భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న శాస్త్రవేత్తలకు ఈ సందర్భంగా మనం సెల్యూట్ చేద్దాం.

మన దేశాన్ని ప్రపంచంలోనే అగ్రరాజ్యంగా నిలబెడతామని, రాజ్యాంగ విలువలను కాపాడుతామని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేద్దాం. అందరికీ మరోసారి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు.






జై హింద్.. భారత్ మాతా కీ జై!"

ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గోగుల నాగమణి పంచాయతీ కార్యదర్శి ఉమారాణి అంగన్వాడి టీచర్ నాగరత్నం వార్డు సభ్యులు మాజీ సర్పంచ్ బండి రామారావు, గ్రామ పెద్దలు గోగుల నరసింహారావు యువతీ యువకులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## ప్రొద్దుటూరు గ్రామ హైస్కూల్లో 77 వ గణతంత్ర దినోత్సవం



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.పొద్దుటూరు గ్రామంలో జెండా ఆవిష్కరణ చేస్తున్న హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎస్ రామారావు ఈ కార్యక్రమంలో హై స్కూల్ పిల్లలు ఉపాధ్యాయులు కలిసి 100 అడుగుల ము వెన్నెల జెండతో గ్రామ పురవీధుల్లో ర్యాలీగా తిరిగారు పిల్లలకు గ్రామ పెద్దల చేతుల మీదుగా బహుమతి ప్రధానోత్సవం జరిగినది హై స్కూల్ పిల్లలు పోరాట యోధుల వేష దారుణలో చక్కగా సాంస్కృతిక కార్యక్రమాలు అలరించినాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ప్రొద్దుటూరు గ్రామ సర్పంచ్ శ్రీ మొగిలి కృష్ణయ్య ప్రొద్దుటూరు గ్రామ ఉపసర్పంచ్ శ్రీ గుర్రం చిట్టి మాజీ సర్పంచ్ శ్రీ పెంట్యాల పుల్లయ్య వార్డు మెంబర్లు మాజీ సర్పంచ్లు గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## చింతకాని లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా చింతకాని ప్రధాన కేంద్రంలో పంచాయతీ ఆఫీసులో జండా ఆవిష్కరణ కార్యక్రమం లో పాల్గొన్న చింతకాని సర్పంచ్ కిలారు మనోహర్

ఈ యొక్క కార్యక్రమంలో ఉప సర్పంచ్ కోలా ఉమారాణి,చింతకాని గ్రామ వార్డు మెంబర్లు, పంచాయతీ సిబ్బంది,ఆశా వర్కర్లు, అంగన్వాడి సిబ్బంది మరియు చింతకానిగ్రామ పెద్దలు, ప్రజానికం పాల్గొనడం జరిగింది.



## తిమ్మినేనిపాలెం గ్రామంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు.



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.తిమ్మినేనిపాలెం గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కొమ్ము ప్రభుగారు జాతీయ జెండా ఎగురవేసి ఘనంగ 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించటం జరిగింది ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కూచిపూడి బుచ్చిబాబు పంచాయతీ కార్యదర్శి శశికళ వార్డు మెంబర్లు

షేక్ మీరాసాహెబ్ మునగాల హనుమంతరావు కొమ్ము ఫరీద్

గుగ్గిళ్ళ ఆదిలక్ష్మీ గంగిసరపుబాబు

కొమ్ము నాగేష్ కొమ్మునందిని

దమ్మలపాటి రమాదేవి మరియు

అంగన్వాడిటీచర్లు ఆశ వర్కర్లు గ్రామదీపిక ఫీల్డ్ అసిస్టెంట్ మరియు గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు పాల్గొనటం జరిగింది.

## 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ జెండా ఎగరవేసిన సర్పంచ్ తండా మంజుల నరసింహ గౌడ్.

సి కె న్యూస్ ఆత్మకూరు (ఎం)రిపోర్టర్ శైక్ ఆజిజ్:యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండల పరిధిలోని పల్లెర్ల గ్రామంలో గ్రామపంచాయతీ ఆవరణలో 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఎగరవేసిన సర్పంచ్ తండా మంజుల నరసింహ గౌడ్ ఈ సందర్భంగా సర్పంచ్ తండా మంజుల నరసింహ గౌడ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ విలువలను స్మరించుకుంటూ స్వేచ్ఛ మానవత్వం సౌభ్రాతృత్వం అనే మహోన్నత ఆశయాలను ప్రజల్లో విస్తృతంగా చాటి చెప్పే లక్ష్యంతో 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలు పల్లెర్ల గ్రామంలో పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా దేశ స్వతంత్ర సమరయోధులను మహానీయులను స్మరించుకుంటూ కుల.మత వర్గ.బేధాలు లేకుండా మనమంతా భారతమాత బిడ్డలమే అనే భావనను ప్రజల్లో బలంగా చాటి చెప్పాం రాజ్యాంగమే మనకు రక్ష రాజ్యాంగమే మనకు దిశా నిర్దేశం అనే సందేశాన్ని సమాజానికి అందిస్తూ ఐక్యత సామ రాస్యతకు ప్రతికగా గణతంత్ర జండా ఆవిష్కరణ అని ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ,వార్డ్ మెంబర్లు, మాజీ జెడ్పిటిసి ,మాజీ ఎంపిటిసి ,మాజీ సర్పంచులు గ్రామ ప్రజలు అఖిలపక్ష నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## జగన్నాథపురం గ్రామంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలు



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.జగన్నాథపురం గ్రామ పంచాయతీ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలో జగన్నాథపురం గ్రామ సర్పంచ్ తాళ్లూరి స్వప్న పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించి ఎగరవేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు రచించిన రాజ్యాంగం వల్ల నేడు మనమంతా ప్రజాస్వామ్య వ్యవస్థలో వివిధ పదవుల్లో సేవలందించే అవకాశం కలిగిందని వారు తెలిపారు. గ్రామ ప్రజలకు 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో.. ఉపసర్పంచ్ అలవాల శ్రీదేవి. వార్డు సభ్యులు. పంచాయతీ కార్యదర్శి కృష్ణమాచారి. ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి. అగ్రికల్చర్ ఏఈ కార్తీక్. ఆశా వర్కర్ అరుణ. అంగన్వాడి టీచర్ వెంకమ్మ. గ్రామ దీపిక గీత. ఫీల్డ్ అసిస్టెంట్ నాగలక్ష్మి. గ్రామ పెద్దలు ప్రజలు... గణతంత్ర దినోత్సవాన్ని ఉత్సాహభరితంగా. జాతీయ స్ఫూర్తితో ఘనంగా జరుపుకున్నారు.ఎ

## గోపరాజు పల్లి గ్రామంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ జెండా ఆవిష్కరణ.

జెండా ఆవిష్కరించిన గ్రామ సర్పంచ్ చలిగంజి పృథ్వి.



సి కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 26. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని గోపరాజుపల్లి గ్రామంలో గ్రామ సర్పంచి సలిగాంజి పృద్వి సమక్షంలో గ్రామపంచాయతీ దగ్గర జాతీయ జెండా ఘనంగా ఆవిష్కరించినారు.

ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వార్డు నెంబర్లు గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ పెద్దలు విద్యార్థిని విద్యార్థులు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బొప్పారం గ్రామంలో ఘనంగా77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు .

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని చింతకాని మండలం బొప్పారం గ్రామం లో ప్రాథమిక పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ అనిల్ కుమార్ జాతీయ పతాకాన్ని ఎగురవేసినారు తరువాత గ్రామ సర్పంచ్ ఎస్కే రహమతుల్లా ఉప సర్పంచ్ బోయ సుధా మరియు గ్రామ పెద్దలు గ్రామ అధికారులు పాల్గొని తమ విలువైన సందేశాన్ని అందించినారు తరువాత పిల్లలకి దాతలు వై మల్లికార్జున్ ఎస్ కే పాషా మరియు బోయ తిరుపతి గారు సహకారంతో పిల్లలకు మరియు ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళలకు బహుమతులు అందజేయడం జరిగినది తరువాత పిల్లలచే సాంస్కృతిక కార్యక్రమాలను పాఠశాల సహోపాధ్యాయిని శిరీష మేడం గారు తెలుగు, హిందీ మరియు ఇంగ్లీష్ భాషలలో సాంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించడం జరిగినది




## ముద్దాపురం గ్రామంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ జండా ఆవిష్కరణ.

● జెండా ఆవిష్కరించిన సామ సరస్వతి రామ్ రెడ్డి గ్రామ సర్పంచ్.



**సి కే న్యూస్ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి26.**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ముద్దాపురం గ్రామంలో గ్రామ సర్పంచి మా సరస్వతి రామిరెడ్డి సమక్షంలో 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా గ్రామపంచాయతీ దగ్గర జండా ఆవిష్కరణ చేసినారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బడక శ్రీనివాస్ ఆడు నెంబర్లు గూడూరు సుక్కమ్మ సామ రాజేందర్ రెడ్డి సామల చైతన్య బత్తుల బిక్షం మరియు గ్రామ పెద్దలు వాకిడి కొండల్రెడ్డి జక్క వెంకట్ రెడ్డి సామరాంరెడ్డి గుర్రం కృష్ణారెడ్డి ఎం నవీన్ సునీత పద్మ వెంకట్ రెడ్డి పూలమ్మ బుచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పనకబండ గ్రామంలో 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ వల్లందాస్ నవీన్



**సి కె న్యూస్ మోత్కూర్ రిపోర్టర్వలం దాస్ నవీన్**
పనకబండ కాంగ్రెస్ పార్టీ యూత్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ ఈ సందర్భంగా వల్లందాస్ నవీన్ గారు మాట్లాడుతూ మువ్వన్నెల జెండా మన కీర్తి శిఖరం మన భారత రాజ్యాంగం భవితకు మార్గం భిన్నత్వంలో ఏకత్వమే మన భారతీయుల బలం భారతదేశ రాజ్యాంగానికి గొప్ప చరిత్ర అందులో స్వేచ్ఛ సమానత్వపు హక్కులు మన కల్పించింది తద్వారా ప్రతి ఒక్క భారతీయ పౌరుడు రాజ్యాంగ ఫలాలు పొందుతూ దేశభక్తి కలిగి దేశ అభివృద్ధిలో భాగం కావాలని మాట్లాడారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బత్తిని ధర్మయ్య బత్తిని గోపాల్ సుదగాని పాండు నగర కంటి రామ నరసింహ దేగయ్య శ్రీను పరశురాములు వార్డ్ మెంబర్ బట్టు మచ్చ గిరి సోమేశ్ గ్రామ ప్రజలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## కూరెళ్ళ క్రికెట్ ఫ్రెండ్స్ వారి ఆధ్వర్యంలో77 గణతంత్ర దినోత్సవ వేడుకలు



కూరెళ్ళ గ్రామ సర్పంచ్ గడ్డ ముత్తమ్మ

**సి కె న్యూస్ఆత్మకూర్ (యం) రిపోర్టర్ శైక్ ఆజీజ్:** కూరెళ్ళ క్రికెట్ ఫ్రెండ్స్ వారి ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు మరియు దాతలు కూరెళ్ళ గ్రామ సర్పంచ్ గడ్డం ముత్తమ్మ కుమారుడు గడ్డం అశోక్ కూరెళ్ళ మాజీ సర్పంచ్ బిఆర్ఎస్ జిల్లా నాయకులు బాషబోయిన ఉప్పలయ్య యాదవ్ బిజెపి జిల్లా కార్యదర్శి తడిసిన మల్లారెడ్డి కూరెళ్ళ ఉప సర్పంచ్ హనుమంతుల రమేష్ యాదవ్ హనుమంతుల తిరుమలేష్ యాదవ్లి హనుమంతుల వెంకటేష్ కుమార్ బచ్చు రాధాకిషన్ అరిగే మహేష్

కూరెళ్ళ వార్డ్ మెంబర్లు కందుల లక్ష్మమ్మ కడెం నాగమణి భాషబోయిన పాండు యాదవ్ కన్నెబోయిన అంజయ్య యాదవ్ భాషబోయిన లింగం యాదవ్ వడ్లకొండ ధనలక్ష్మి నరసింహ కొంపెల్లి స్వప్న నాగరాజు కోరుకొప్పుల మహేష్ తుమ్మలగూడెం యాదయ్య యువజన విభాగం ప్రధాన కార్యదర్శి యాస మహేందర్ రెడ్డి

బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎరుకల స్వామి గౌడ్ హనుమంతుల సురేష్ యాదవ్ బిజెపి గ్రామ శాఖ అధ్యక్షుడు బోయిని మత్స్యగిరి మోతె లక్ష్మారెడ్డి నార్కట్పల్లి రవి కూరెళ్ళ లక్ష్మణ్ గంగాని శ్రీనివాస్ బండ మహేష్ బండరాజు మరియు గ్రామ ప్రజలు వేముల బిక్షం ఉప్పల మత్స్యగిరి కందుల సంతోష్ కడెం నవీన్ సోమనబోయిన సత్తయ్య సుదగాని రమేష్ నిమ్మల రాజు ఎరుకల సతీష్ క్రీడాకారులు జిట్ట నాగరాజు కొమ్ము గణేష్ బెజ్జంకి శ్రీరామ్ మారుపాక లోకేష్ తుమ్మలగూడెం వెంకటేష్ తుమ్మలగూడెం గోపికృష్ణ తుమ్మలగూడెం భరత్ కూరెళ్ళ మణికుమార్ వేల్పుల శ్రీశైలం కత్తుల జలంధర్ సురిగెల మహేష్ వేట సాయి మేడబోయిన నరేష్ బూరుగు సన్నీ వడ్లకొండ రితీష్ ఉప్పల శ్రీనాథ్ మరియు తదితరులు పాల్గొన్నారు

## వైష్ణవ సేవా సంఘం ఖమ్మం జిల్లా క్యాలెండర్ ఆవిష్కరణ.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని మండల కేంద్రంలో శ్రీ వైష్ణవ సేవా సంఘం ఖమ్మం జిల్లా వారి ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలు ఈసీ సభ్యులు పరిహారం శ్రీనివాసాచార్యులు వారి గృహంలో జాతీయ పతాక ఆవిష్కరణ మరియు శ్రీ వైష్ణవ సేవా సంఘం ఖమ్మం జిల్లా 2026 క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కొదమ సింహం రవికిరణాచార్యులు, వర్కింగ్ ప్రెసిడెంట్ మరింగంటి భార్గవాచార్యులు ఆధ్వర్యంలో జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి వేదాంతం ఫణి కుమార్, ఆచార్యులు ఉపాధ్యక్షులు మరింగంటి మాధవాచార్యులు, ఈసీ సభ్యులు ఫణిహారం శ్రీనివాసచార్యులు,ఫణిహారం గోపి కృష్ణమాచార్యులు,రామానుజాచార్యుల, కోవెల ఉదయ్ కుమార్ మరియు గ్రామ పెద్దలు భక్తులు పాల్గొని విజయవంతం చేశారు

## సాయిబాబా నగర్ లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**జాతీయ జెండాను ఆవిష్కరించిన వ్యవసాయ కమిటీ వైస్ చైర్మన్ శ్రీ విటల్**

**సీకే న్యూస్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్**
మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సాయిబాబా నగర్ లో ఏర్పాటుచేసిన గణతంత్ర దినోత్సవ వేడుకకు సీనియర్ కాంగ్రెస్ నాయకులు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీ విఠల్ గారు ముఖ్య అతిథిగా హాజరై గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు ఈ సందర్భంగా శ్రీ విఠల్ నాయక్ గారు ప్రసంగిస్తూ– మహనీయుల పోరాటాలా ఫలం స్వతంత్ర భారతదేశం అని, పరాయిపాలన నుండి విముక్తి పొందిన స్వతంత్ర భారతావనికి బాబాసాహెబ్ డా బి ఆర్ అంబేద్కర్ గారు నిర్మించిన భారత రాజ్యాంగం 1950 జనవరి 26 నుండి అమలులోకి వొచ్చిన రోజుని గణతంత్ర దినోత్సవం గా జరుపుకుంటామని తెలిపారు. రాజ్యాంగాన్ని పరిరక్షిస్తూ రాజ్యాంగ విలువలను కాపాడుతూ ప్రజాస్వామ్యం పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అంటూ రాష్ట్ర ప్రజలకు



గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయిబాబా నగర్ యూత్ సభ్యులు – కాంగ్రెస్ నాయకులు సయ్యద్ మూర్తుజా,చోటు, ప్రదీప్,రియా,ఎం.డి.,లుక్మాన్, సమ్మాద్,రెహమాన్,హాషీమ్, అజర్,గీశాంత్, ఫరాహాన్, సీక్రెందర్, తదితరులు పాల్గొన్నారు

## రైతు వేదికలలో ఎగిసిన మువ్వన్నెల జెండా.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** మండలంలోని రైతు వేదికలలో రిపబ్లిక్ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగినాయి. నాగలవంచ రైతు వేదికలో జరిగిన కార్యక్రమంలో ఏ ఈ ఓ కళ్యాణి జాతీయ జెండాను ఎగరవేసినారు.
కార్యక్రమంలో సర్పంచ్ నారగాని రాంబాయి, ఉప సర్పంచ్ అంబటి శరత్, గ్రామ పెద్దలు వంకాయలపాటి సత్యనారాయణ, ఆలస్యం బసవయ్య, అంబటి శాంతయ్య ,నారా గాని శ్రీనివాసరావు , కొండ గోపి ,మద్దినేని వెంకటేశ్వరరావు, కాసాని బాల కుమార్ గౌడ్ ,కోలేటి నాగేశ్వరరావు, బైరు రామ్మూర్తి, అనగాని శ్రీనివాసరావు, ఆలస్యం కృష్ణమూర్తి ,దేవి శెట్టి వినోబా, కోలేటి పెద్ద బ్రహ్మం, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## పైల్వాపురం గ్రామంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు.

**నిర్వహించిన ఉపాధ్యాయ సిబ్బంది.**




**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 26.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పైల్వాన్ పురం గ్రామంలో పాఠశాల దగ్గర ఉపాధ్యాయ సిబ్బంది 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జండా ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గ్రామ సర్పంచ్ బద్దం కరుణ పవన్ రెడ్డి మాజీ ఎంపిటిసి రమేష్ గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీకాంత్ పాల్గొన్నారు.
ఈ సందర్భంగా సి కె న్యూస్ దినపత్రిక క్యాలెండర్ను గ్రామ సర్పంచి ఆవిష్కరణ చేసినారు.
ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు యూత్ సభ్యులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## స్నేహయూత్ ఆధ్వర్యంలో, గణతంత్ర వేడుకలు పాలంపల్లిలో



**జనవరి 26 (సీ కే న్యూస్) చేగుంట/**
చేగుంట మండలం పొలంపల్లి గ్రామంలో భారత గణతంత్ర దినోత్సవం వేడుకలు
స్నేహయూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, యూత్ అధ్యక్షులు, ఏరోల శ్రీనివాస్, మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జనవరి 26ను భారత గణతంత్ర దినోత్సవంగా జరుపుతారు. భారతదేశంలో గణతంత్ర దినోత్సవాన్ని భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజుగా జరుపుకుంటారు. 200 సంవత్సరాలపాటు బ్రిటీష వారి పరిపాలనలో మగ్గిన మన దేశానికి ఆగస్టు 15, 1947న స్వాతంత్ర్యం వచ్చింది. అప్పటివరకూ మనదేశ పరిపాలనా విధానం పూర్తిగా బ్రిటీష్ రాజ్యాంగం ప్రకారం జరిగేది. వారిని మనదేశం నుంచి వెళ్లగొట్టిన తరువాత మన దేశాన్ని మనమే పరిపాలించుకునేందుకు ఒక రాజ్యాంగాన్ని తయారు చేసుకోవాల్సి వచ్చింది. అలా.. 1950, జనవరి 26న రాజ్యాంగం నిర్మించబడి, డాక్టర్ బాబూ రాజేంద్ర ప్రసాద్ మొట్టమొదటి రాష్ట్రపతిగా, భారతదేశం పూర్తి గణతంత్ర దేశం అయ్యింది. ఆ రోజు నుంచి భారతదేశం పూర్తిగా ప్రజా ప్రభుత్వంగా రూపుదిద్దుకుంది. గణతంత్ర రాజ్యం అంటే.. ప్రజలే ప్రభుత్వము, ప్రభుత్వమే ప్రజలు అని అర్థం.
కాగా. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత భారత రాజ్యాంగాన్ని తయారు చేసేందుకు ఎంతోమంది మేధావులు, ఎన్నో దేశాల రాజ్యాంగాలను పరిశీలించారు. ఎన్నో రకాల అంశాలతో చాలాకాలంపాటు రాజ్యాంగ ఏర్పాటుకు కృషిచేసి రూపొందించారు. రాజ్యాంగాన్ని తయారు చేసేందుకు డాక్టర్ బాబూ రాజేంద్ర ప్రసాద్ అధ్యక్షతన రాజ్యాంగ పరిషత్?ను ఏర్పాటు చేశారు. 1947 ఆగస్టు 29న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఛైర్మన్?గా రాజ్యాంగ ముసాయిదా కమిటీ ఏర్పాటయ్యింది. అనేక సవరణల అనంతరం 1949 నవంబరు 26న భారత రాజ్యాంగాన్ని రాజ్యాంగ పరిషత్ ఆమోదించింది. రెండు సంవత్సరాల, 11 నెలల, 18 రోజుల కాలంలో పూర్తి చేసిన భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగంగా గుర్తింపు పొందింది. అని అన్నారు, ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సత్య గౌడ్,మాజీ సర్పంచ్ కొండి మల్లేశం, స్నేహ యూత్ ఉపాధ్యక్షులు, కొండి శ్రీనివాస్, జనరల్ సెక్రెటరీ వై గణేష్, స్నేహ యూత్ సభ్యులు, వై సిద్దిరాములు, ఏం సత్యం, డిష్ రాజ్, కె శేఖర్, ఏం ఎల్లం, సిహెచ్ రవి, వై సురేష్, కే వెంకటేశ్, వార్డ్ మెంబర్ చంద్రశేఖర్ గౌడ్,టీ భాస్కర్, జి గణేష్, కొండి స్వామి, నర్సింలు, శ్రీనివాస్, రాజు, కుమార్,స్వామి, శేఖర్, రామలింగం, నర్సింలు, శ్రీను, సత్యనారాయణ, కూర్మ కుమార్, బిక్షపతి, గ్రామ పెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు,

## లింగరాజు పల్లి గ్రామంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ జెండా ఆవిష్కరణ.

**జెండా ఆవిష్కరించిన గ్రామ సర్పంచ్ బోడిగే లింగస్వామి.**



**సి కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 26.**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని లింగరాజుపల్లి గ్రామంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలు నిర్వహించినారు.
గ్రామ సర్పంచ్ బోడిగే లింగస్వామి గ్రామపంచాయతీ దగ్గర జెండా ఆవిష్కరణ చేసినారు. ఈ సందర్భంగా గంధ మల్ల సాయికృష్ణ, మాజీ సర్పంచ్ గంధ మల్ల దానయ్య సౌజన్యంతో పాఠశాల విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేసినారు. ఈ సందర్భంగా గంగదారి వెంకటేశం గ్రామపంచాయతీ ఆఫీస్ కు బీరువా డొనేట్ చేసినారు. మరియు ఆదర్శ యూత్ సభ్యులు కలిసి గ్రామ సర్పంచ్ కి రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ చిత్రపటాన్ని బహుమతిగా అందజేసినారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా గ్రామపంచాయతీ దగ్గర విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్నులు గ్రామ సర్పంచ్ అందజేసినారు.
ఈ కార్యక్రమాలలో గ్రామ పెద్దలు విద్యార్థులు యువకులు గ్రామపంచాయతీ సిబ్బంది ఉప సర్పంచ్ వార్డు నెంబర్లు పాల్గొన్నారు.

# పలమనేరు లో ఘనంగా బలిజ అభ్యుదయ సేవా సంఘం 15వ వార్షికోత్సవ వేడుకలు



**పలమనేరు జనవరి 26 జఖ అవషం :** పలమనేరు పట్టణం పిజెసి కళ్యాణ మండపం నందు జరిగిన బలిజ అభ్యుదయ సేవా సంఘం 15వ వార్షికోత్సవం సందర్భంగా చిత్తూరు, తిరుపతి, పుంగనూరు, మదనపల్లి, పుత్తూరు, కుప్పం, కదిరి, అనంతపురం, హిందూపురం, పలమనేరు నియోజకవర్గంలోని బలిజ కులస్తుల ప్రముఖులందరూ హాజరై మాట్లాడారు....

సందర్భంగా వక్తలు ప్రసంగిస్తూ రాష్ట్రంలోని బలిజ కులస్తులు ఇప్పటికీ చాలామంది ఆర్థికంగా వెనుకబాటులో ఉన్నారని కావున రాయలసీమలోని బలిజ కులస్తులకు ప్రత్యేకంగా బలిజ కార్పొరేషన్ ఏర్పాటు చేసి వారిని ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బలిజ కులస్తులందరూ రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా బలపడాలని అలాగే తోటి బలిజ కులస్తులకు సహాయ సహకారాలు అందించి వారి అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు

పలమనేరు బలిజ అభ్యుదయ సేవా సంఘం ఏకతాటిపై ఉంటూ రాష్ట్రంలో ఉన్న ఇతర బలిజ సంఘాలు అన్నిటికీ తరమానికంగా ఉందని నిరంతరంగా ఎన్నో సేవా కార్యక్రమాలను చేపడుతోందని తెలిపారు. పలమనేరు పట్టణంలో శ్రీకృష్ణదేవరాయల విగ్రహాన్ని ప్రతిష్టించినప్పటినుంచి నిరంతరాయంగా నిర్విఘ్నంగా శ్రీకృష్ణదేవరాయల వారి విగ్రహానికి 1008 రోజులపాటు పూజాది కార్యక్రమాలు చేయడం మన ఉమ్మడి రాష్ట్రాల్లో ఇప్పటివరకు ఎవరూ చేయలేదని ఇదొక అద్భుత కార్యక్రమం అని దీనిని ప్రతి ఒక్క నియోజకవర్గంలోనూ ఆదర్శంగా తీసుకుని అన్ని నియోజకవర్గాలలో కూడా శ్రీకృష్ణదేవరాయల వారి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు.అదేవిధంగా పలమనేరు బలిజ అభ్యుదయ సేవా సంఘం బలిజ కులస్తుల్లోని సీనియర్ సిటిజన్స్ సన్మానించి వారిని గౌరవించడం, పేద విద్యార్థిని విద్యార్థులకు ఉపకార వేతనాలను పంపిణీ చేయడం, బలిజ కులస్తులకు సహాయ సహకారాలను అందించి వారికి అండగా నిలబడే కార్యక్రమాలను సంఘం చేస్తోందని కొనియాడారు.

ఈ సందర్భంగా బలిజభ్యుదయ సేవా సంఘం సభ్యులు శ్రీ సుధాకర్ ని, ఏ.కే మూర్తిని, అన్నదాన ధర్మకర్త ఆకుల గజేంద్ర ప్రసాద్ ని, లీగల్ అడ్వైజర్ లక్ష్మీపతిని, మాజీ అధ్యక్షులు పి జె సి బాబుని ముఖ్య అతిథులు సన్మానించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి, పలమనేరు నియోజకవర్గంలోని వివిధ రంగాలలో సేవలందించినటువంటి సీనియర్ సిటిజన్స్ ని సన్మానించడం 15 మంది పేద విద్యార్థిని విద్యార్థులకు ఉపకార వేతనాలను పంపిణీ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో తిరుపతి శాసనసభ్యులు ఆరణి శ్రీనివాసులు, చిత్తూరు మాజీ శాసనసభ్యులు ఏ.ఎస్ మనోహర్, తిరుపతి మాజీ శాసనసభ్యులు శ్రీ ఏ మోహన్,తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మాజీ సభ్యులు పోకల అశోక్ కుమార్, తిరుపతి జనసేన ఇంచార్జ్ కిరణ్ రాయల్, మదనపల్లి ఏఎంసీ చైర్మన్ జంగాల శివరాం,ఆకుల గజేంద్ర ప్రసాద్, ఆర్కాట్ కృష్ణ ప్రసాద్, చిత్తూరు బలిజ సంఘం అధ్యక్షులు ఓఎం రామదాసు, నానబాల లోకేష్, పోతపోల రామ్మూర్తి, రమేష్, పూల వేణుగోపాల్ మదనపల్లి నుండి బిపిఎల్ విజయ్ కుమార్, ఆంజనేయ కుమార్, భాస్కర్, పుంగనూరు నుండి నానబాల గణేష్, పూల త్యాగరాజు, నానబాల మణి, ఆర్ పి ఎఫ్ వ్యవస్థాపకులు రెడ్డి శేఖర్, పుత్తూరు నుండి గోపి రాయల్, చౌడేపల్లి నుంచి రెడ్డి ప్రసాద్, బలిజ అభ్యుదయ సేవా సంఘం గౌరవాధ్యక్షులు ఏం.సుధాకర్, అధ్యక్షులు రూపేష్, ప్రధాన కార్యదర్శి దైవప్రసాద్, ఉపాధ్యక్షులు అక్కంగారి కిరణ్ కుమార్, జిల్లేడు అరుణ్ ,ఏ.కే మూర్తి,కంచి లక్ష్మీపతి, గాజుల చంద్ర, కోటీశ్వరులు, సుబ్బ నాగయ్య, చెంచు రెడ్డి,నరసింహులు, సిద్దయ్య, తావడపల్లి శంకరయ్య, సుదర్శన్ బాలాజీ, లక్ష్మీపతి, సారాయి చంద్ర, ముని రాజులు, రమణ, గణేష్, పుష్పాల వెంకటేష్, పలమనేరు ఏఎంసి వైస్ చైర్మన్ పసుపులేటి దిలీప్, యాజమాన్యం శ్రీధర్, కందాల నరేష్, అక్కంగారి హేమంత్, రాగిపాళ్యం రవి, పసుపులేటి శ్యామ్ కుమార్, రంగా కేఫ్ శివ, డాక్టర్ జనార్ధన్, గోవర్ధన్, హరీష్, అక్కంగారి సతీష్, అక్కంగారి రాజేష్, పగడాల ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరణ. ఆవిష్కరించిన గ్రామ సర్పంచ్ రేసు బుచ్చిరెడ్డి.



**సీకే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 26.**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలో ఉన్న కాంచనపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ రేసు బుచ్చిరెడ్డి సమక్షంలో గ్రామపంచాయతీ దగ్గర ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ జండా ఆవిష్కరణ నిర్వహించినారు.

ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ గ్రామ వార్డు నెంబర్లు గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామ పెద్దలు యూత్ కమిటీ సభ్యులు కాంగ్రెస్ నాయకులు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వడియారం ప్రాథమిక పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**జనవరి 26 (సీ కే న్యూస్) చేగుంట:**చేగుంట మండలం వడియారం గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిపారు త్రివర్ణ పతాకాన్ని ప్రధానోపాధ్యాయులు కర్రే సిద్ధిరాములు ఎగరవేశారు అనంతరం విద్యార్థులకు మిఠాయి పంపకం చేశారు మరియు వడియారం గ్రామ యూత్ అధ్యక్షుడు డానియల్ ఆధ్వర్యంలో 115 మంది విద్యార్థులకు ఎగ్జామ్ పేన్స్ అందజేశారు పాఠశాల అభివృద్ధికి విద్యార్థుల అవసరాలకు ఎల్లప్పుడూ సేవలు అందిస్తానని యూత్ అధ్యక్షుడు డానియల్ హామీ ఇచ్చారు మరియు పాఠశాల సిబ్బందిని యూత్ శాలువాతో సన్మానించారు అమ్మ ఆదర్శ పాఠశాల పూర్వ చైర్పర్సన్ సిద్ధమ్మ గారిని. అలాగే స్థానిక వార్డు మెంబర్ మీరు గౌస్ ఉద్దీన్ గారిని సన్మానించడం జరిగింది స్థానికంగా నివాసం ఉంటున్న అనిల్ పాఠశాలలో ఉన్న విద్యార్థులకు నోటు పుస్తకాలు పెన్నులు అందించడం జరిగింది

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వసంత మరియు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జెండా ఆవిష్కరించిన మత్స్యశాఖ,ముదిరాజ్ సంఘం అధ్యక్షులు యాట వెంకటేష్



**సి కె న్యూస్ ఆత్మకూరు ఎం రిపోర్టర్ షేక్ అజీజ్:**యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం పల్లెర్ల గ్రామంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా మత్స్యశాఖ,ముదిరాజ్ సంఘం అధ్యక్షులు యాట వెంకటేష్ జెండా ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి దండు ప్రసన్న ,జినుకల నరసింహ,దండు గోపాల్,దండు రాజు,కిష్టయ్య,వెంకటేష్, కోట వెంకన్న,లింగయ్య,ముదిరాజ్ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక పాఠశాలలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు.



**సి కె న్యూస్ ఆత్మకూరు ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :**యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్( ఎం).మండలం పల్లెర్ల గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో 77వ గణతంత్ర వేడుకలు జరిగాయి పాఠశాల ప్రధానోపాధ్యాయులు జామ శంకర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జామ శంకర్ మాట్లాడుతూ స్కూల్లో ప్రహరీ గోడ లేక పాములు రావడం పిల్లలు చాలా ఇబ్బంది పడుతున్నారు దయచేసి ప్రహరి గోడ గేటు కిచెన్ రూమ్ లేక చాలా వంటకు ఇబ్బంది అవుతుంది అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పల్లెర్ల గ్రామ సర్పంచ్ తండా మంజుల నరసింహ గౌడ్ స్కూల్ చైర్మన్ గండు మాధవి.ఉప సర్పంచ్ కానుకుంట్ల సారయ్య.వార్డు మెంబర్లు ఎడ్ల జ్యోతి.పొడుగు భార్గవి. సంఘపాక రజిత. సింగిల్ విండో డైరెక్టర్ తండా నరసింహ గౌడ్. హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాస్. సార్. ఉపాధ్యాయులు నాగమల్లు రజిత . మానస వస్తుపుల శివమ్మ. సామ నల్లారెడ్డి వస్తుపుల జంగులు.ఎడ్ల మచ్చ గిరి. వస్తుపుల నరసింహ. వస్తువుల ఎల్లయ్య. వస్తుపుల లక్ష్మి. జొన్నపాల నవ్య. మేడి సంధ్య. జొన్నపాల లావణ్య. సునీత. శైలజ. పిల్లల పేరెంట్స్ గ్రామ పెద్దలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



ఎస్పీ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు...

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 26,**77వ భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఘనంగా వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.జిల్లా ప్రజలు,పోలీసు అధికారులు సిబ్బందికి 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని ఆకాంక్షిస్తూ స్వేచ్ఛ,స్వాతంత్ర్యాల వెనక ఎంతో మంది పోరాటయోధుల త్యాగం దాగి ఉన్నదని గుర్తు చేసారు.మన వంతు భాధ్యతగా దేశసేవ కొరకు పాటుపడాలని,పోలీసు అధికారులు సిబ్బంది తమ విధులను భాద్యతాయుతంగా నిర్వహించి పోలీస్ వ్యవస్థకు మంచి పేరు,ప్రతిష్టలు తీసుకురావడానికి కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి,ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ, ఎస్బి ఇన్స్పెక్టర్స్ శ్రీనివాస్,జిల్లా కార్యాలయ అధికారులు, సిబ్బంది, ఆర్ఐలు, సీఐలు, ఎస్సైలు,జిల్లా పోలీసు కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# 77వ గణతంత్ర వేడుకల్లో జెండా ఆవిష్కరించిన సెక్రటరీ షర్మిల

**77 వ గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న సర్పంచ్ కళ్యాణి**




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ చుంచుపల్లి ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),జనవరి 26,**చుంచుపల్లి మండలం గౌతమ్ పూర్ గ్రామ పంచాయతీ లో పంచాయతీ కార్యాలయం లో 77వ రిపబ్లిక్ డే సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరించిన పంచాయతీ కార్యదర్శి జక్కంపూడి షర్మిల. ముందుగా గాంధీజీ అంబేద్కర్ ల చిత్రపటానికి పూలమాలలు వేసి కొబ్బరికాయ కొట్టి ఘనంగా నివాళు లర్పించిన గౌతమ్ పూర్ ప్రథమ పౌరురాలు కళ్యాణి పిసా మొబిలైజర్ పద్మ గ్రామ పెద్దలు.ఈ సందర్భంగా గౌతమ్ పూర్ ప్రథమ పౌరురాలు మాట్లాడుతూ 1950 నా రాజ్యాంగ అమల్లోకి వచ్చిన రోజు.1947 ఆగస్టున స్వాతంత్రం వచ్చినప్పటికీ పూర్తి స్వతంత్రం రావడం కొరకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎంతో కృషిచేసి ఒక ముసాయిదా కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది దాన్ని పూర్తి చేయడానికి రెండు రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు పట్టింది 1954 జనవరి 26న గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నాం ఎందరో త్యాగాల పోరాటమే ఈ పూర్తి స్వతంత్రం రావడం జరిగిందని వారన్నారు. ఆకలి చావైన చావుగాని ఆత్మ గౌరవం నిలబెట్టుకో అన్న అంబేద్కర్ ని మనం జ్ఞాపకం చేసుకుంటున్నాం. కులమతా భేదాలు లేకుండా అందరూ సమానమే అని వారన్నారు గౌతమ్ పూర్ ప్రజలందరికీ 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన గ్రామ పట్టణ ప్రథమ పౌరురాలు కళ్యాణి.ఈ కార్యక్రమంలో పెద్దలు రవీందర్ రాములు అన్వర్ సురేష్ సూర్యనారాయణ క్రాంతి శ్రీకాంత్ శివ వెంకట్ వార్డు నెంబర్లు ఆశా వర్కర్లు పంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# మల్కాజ్గిరి బాలాజీ హైస్కూల్లో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**సీకే న్యూస్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్** జిహెచ్ఎంసి మల్కాజ్గిరి సర్కిల్ బాలాజీ హై స్కూల్ లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు మృణాలిని జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మృణాలిని మాట్లాడుతూ ఎందరో మహానుభావుల పోరాట ఫలమే ఈ గణతంత్ర దినోత్సవం అని గణతంత్ర దినోత్సవం మన రాజ్యాంగ విలువను గుర్తుచేసి పవిత్రమైన దినమని స్వాతంత్ర సమరయోధులు త్యాగాలను గుర్తుచేసుకొని స్మరించుకోవాల్సిన బాధ్యత ప్రతి భారతీయుడు పై ఉందని తెలిపారు దేశ ఐక్యత సమానత్వం పట్ల యువత అవగాహన పెంచుకోవాలని తెలిపారు పాఠశాలలో పిల్లలు ఆనంద ఉత్సవాలతో ఆటపాటలతో నాట్య ప్రదర్శనలు చేశారని గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించామని ప్రతి సంవత్సరం మాదిరిగానే ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిపామని తెలిపారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు ఉపాధ్యాయులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు శ్రీమతి కె.వి. మృణాళిని, స్కూల్ చైర్మన్ టి డి శ్రీనివాసన్, జనరల్ సెక్రటరీ టిడి స్వప్న, కరస్పాండెంట్ టిడి సందీప్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎందరో త్యాగధనుల పోరాట ఫలితమే స్వాతంత్రం

**భారతదేశ నిర్మాణంలో రాజ్యాంగం పాత్ర కీలకం**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్), జనవరి 26,**రామవరం కేంద్రంలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిపారు. కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆవునూరి చందర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. టీబీజీకేఎస్ స్టేట్ చీఫ్ జనరల్ సెక్రటరీ కాపుకృష్ణ మాట్లాడుతూ ఎందరో త్యాగధనుల పోరాట ఫలితంగా భారతదేశానికి స్వతంత్రం వచ్చిందన్నారు. వచ్చిన స్వతంత్ర భారతదేశన్ని అన్ని విధాల అభివృద్ధి చేసుకోవడం కోసం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించారని తెలిపారు.. ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగాన్ని రచించి దేశానికి అందించారని కొనియాడారు. గొప్ప రాజ్యాంగము అమల్లోకి వచ్చిన రోజును గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మయిన్, ఈశ్వరయ్య, సూరిబాబు, గౌస్, తుంగ రాజు, గడప రాజయ్య, పెంట్రాజ్, ఆంజనేయులు, వెంకటేశ్వర్లు, తిరుపతి, రాజేష్, రాజేందర్, పూర్ణ, రాజేష్, చందు, టార్జన్ పాల్గొన్నారు.